జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభ్యులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించగలరు
9000621111, 9440137451

సంపుటి 15 సంచిక 239 విశాఖపట్నం | ఆదివారం 15 మే 2022 | 8 పేజీలు | వెల : 5.00

## గడప గడపకు ... మా వల్లకాదు..!

### తేల్చిచెప్పిన ఎమ్మెల్యేలు.. మంత్రులు!?



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి : ఏపీలో వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమానికి ఆది లోనే అతిపెద్ద అవరోధం తగిలింది. పార్టీ అధినేత ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలతో(ఒకరకంగా నిర్బంధ మే అనాలి) నాయకులు బుధవారం నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆదిలో అందరూ.. చాలా బాగుం టుందని.. ప్రజలు తమకు బ్రహ్మరథం పడతారని.. పెద్ద ఎత్తున ఊహించుకున్నారు. ఎందుకంటే.. దేశంలో ఎక్కడా అమలు చేయని పథకాలు ఇక్కడ మాత్రమే అమలు చేస్తున్నామని.. లక్ష కోట్లకు పైగా నిదులను ప్రజలకు సంక్షేమం రూపంలో ఇచ్చామని.. నాయకులు చెప్పుకొంటున్నారు. సో.. ఈ ఎఫెక్ట్తో ప్రజలు తమకు బ్రహ్మరథం పడతారని.. ఎక్కడికక్కడ పూలు పరిచి మరీ స్వాగతం పలు కుతారని అనుకున్నారు. అయితే.. అనుకున్నది ఒకటైతే.. జరిగింది..మరొకటి అన్నట్టుగా.. అయిపోయిం ది పరిస్థితి. మంత్రులైనా.. ఎమ్మెల్యేలైనా.. ఇలా.. ఎవరు కనిపించినా.. ప్రజలు ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి చేసేస్తున్నారు. విద్యుత్ చార్జీల పెంపు పెట్రో చార్జీలను తగ్గించకపోవడం.. చెత్తపన్ను.. ఇలా.. అనేక విషయాలపై వైసీపీ మంత్రులకు దాదాపు అన్ని చోట్లా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. మరికొన్ని చోట్ల తమకు ఇస్తున్న పింఛన్ నిలిపివేశారని.. తమకు అర్హత ఉన్నా.. భరోసా రాలేదని తాము అర్హులమే అయినప్పటికీ.. ఇళ్లు ఇవ్వలేదని.. ఇలా అనేక సమస్యలు తెరమీదికి వచ్చాయి. దీంతో నాయ కులు కంగుతిన్నారు. తాము ఎంతో సంక్షేమం అమలు చేస్తుంటే.. వ్యతిరేకత ఎక్కడ ఉంటుందని.. పదే పదే చెప్పిన నాయకులు సైతం ఈ వ్యతిరేకత చూసి.. వెనక్కి తిరిగి వెళ్లి పోవాల్సిన పరిస్థితి వచ్చింది. వీరిలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కార్మిక మంత్రి గుమ్మనూరు జయరాం మహిళా మంత్రి ఆర్కే రోజా.. ఇలా అందరికీ వ్యతిరేకత ఎదురైంది. ఈ పరిణామాలను గమనించిన ఇతర నాయకులు ఇప్పటి వరకు గడప దాటలేదు. వర్షాలనీ కరపత్రాలు రాలేదని కొందరు.. మరే కారణం లేకుండానే మరి కొందరు దీనికి దూరంగా ఉన్నారు. నెల్లూరు జిల్లా కావలి నెల్లూరు సిటీ కోవూరు ఆత్మకూరుల్లో ఈ కార్యక్రమం అసలు ప్రారంభమే కాలేదు. గడపగడపకు వెళ్లలేనని దానికి బదులు గ్రామసభలతో సరిపెడతానని కందుకూరు ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి పార్టీ పెద్దలకే నేరుగా చెప్పేశారని సమాచారం.

## బహుజనులు భయాన్ని వీడి.. రాజ్యాధికారాన్ని సాధించాలి

**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

### బహుజనులకు గొంతుకగా నిలుస్తున్న మాస్టర్ కీ (అంబేద్కర్ టివి) ఛానల్:

**డాక్టర్ కటికల శివ భాగ్యారావు**







హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి) : బహుజనుల సమస్యలకు గొంతుకగా నిలుస్తూ, బహుజను లకు రాజ్యాధికారం కొరకు ముందుకు సాగుతున్న ఏకైక బహుజన ఛానల్ మాస్టర్ కీ ఛానల్ అని, ప్రస్తుతం కేబుల్ ఛానల్ గా ఉన్న మాస్టర్ కీ ఛానల్ త్వరలో శాటిలైట్ ఛానల్ గా రూపుదిద్దు కుంటున్న తరుణంలో బహుజనులందరూ కనీసం పదివేల రూపాయల విలువ గల ఈ ఛానల్ షేర్ లు కొని మన ఛానల్ అభివృద్ధి కి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు స్నేహ సంస్థ ల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు. శనివారం బాగ్ లింగంపల్లి లోని ఆర్ టి సి కల్యాణ మండపం లో జరిగిన యూనియన్ బ్యాంక్ ఎస్ సి ఎస్ టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మొదటి ఆలిండియా జనరల్ బాడీ మీటింగ్ కు బహుజన సమాజ్ పార్టీ తెలం గాణ రాష్ట్ర కన్వీనర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సతీమణి కూడా ఆంధ్ర బ్యాంక్ లో పనిచేసి వి ఆర్ ఎస్ తీసుకున్నదని, తానూ ఐ ఆర్ ఎస్ కు వి ఆర్ ఎస్ ఇచ్చి బహుజనుల కొరకు మొదట స్నేహ క్లబ్ ను స్థాపించి నేడు 16 సంస్థలతో బహుజన సమస్యలు తీరడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తాను స్థాపించిన సంస్థ లన్నీ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు తోడ్పాటు అందించేవే అన్నారు. ఒక అగ్రకులస్తుడిగా చెప్పుకుంటున్న అతను తనతో (మిగతా 2లో..)

## జగన్ సర్కార్ తీరుపై కేంద్ర ఆర్థిక శాఖ ఆగ్రహం




న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి : ఏపీ సర్కార్ తీరుపై కేంద్ర ఆర్థిక శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్‌పై వెంటనే వివరాలు పంపాలని లేఖ రాసింది. గతంలో అప్పులపై రాసిన లేఖకు ఏపీ సర్కార్ సరైన సమాధానం ఇవ్వలేదు. దీంతో.. డీఓపీటీ అధికారులపై ఫిర్యాదు చేస్తామని కేంద్ర ఆర్థిక శాఖ హెచ్చరించింది. తాజాగా ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్‌పై ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం వివరాలు అడిగింది. కార్పొరేషన్లు, సొసైటీలు, ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా తీసుకున్న రుణాలపై కేంద్ర ఆర్థిక శాఖ వివరాలు కోరింది. కేంద్రం కన్నుగప్పి అప్పులు తెచ్చారని పలువురు నేతలు ఫిర్యాదు చేశారు. ఆయా బ్యాంకుల నుంచి వివరాలు సేకరించారు. రూ. 75వేల కోట్ల పైబడి ఉందని బ్యాంకుల నుంచి సమాచారం అందింది. కేంద్రం నుంచి లేఖ రావడంతో ఏపీ ఆర్థిక శాఖలో ఆందోళన మొదలైంది. 10 రోజుల్లో సమాధానం పంపాలని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. 2021-22లో కేంద్రం ఏపీకి రూ. 42,472 కోట్లు అప్పు చేసుకోవడానికి అనుమతిచ్చింది. అయితే... గత మూడేళ్లలో రాష్ట్రం కేంద్రం ఇచ్చిన అనుమతి కంటే అదనంగా రూ. 17వేల కోట్లు అప్పు చేసింది. దీంతో... ఆ మొత్తానికి కోత పెట్టి ఈ ఆర్థిక సంవత్సరం రూ. 25,472 కోట్లకు మాత్రమే కేంద్రం అనుమతించింది. అయితే... 'ఒకేసారి అంత కోస్తే భరించలేం. దానిని మూడేళ్లకు సర్దుబాటు చేయండి' అని రాష్ట్రం కోరింది. ఇందుకు కేంద్రం అనుమతించిందా, లేదా అనే సంగతి పక్కనపెడితే... రాష్ట్ర సర్కారు యథేచ్ఛగా అప్పులు తెచ్చుకునేందుకు కేంద్రం సహకరిస్తూనే ఉంది. ఇప్పటి వరకు తెచ్చిన అప్పులు చాలవన్నట్టు జనవరి, ఫిబ్రవరి, మార్చి కోసం అదనంగా (మిగతా 2లో..)

## ఏపీలో మరో ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుండా మరో ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం కానుంది. కర్నూలును మహారాష్ట్రలోని షోలాపూర్‌ను అనుసంధానిస్తూ ఆరు లేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) ఆమోదముద్ర వేసింది. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర గుండా పారిశ్రామిక ప్రాంతాలను అనుసంధానిస్తూ 318 కిలోమీటర్ల మేర ఈ జాతీయ రహదారి ఉంటుంది. దీని సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపొందించడం కోసం ఎన్‌హెచ్ఏఐ టెండర్లు పిలిచింది.






## త్రిపుర కొత్త ముఖ్యమంత్రిగా మాణిక్ సాహా

న్యూఢిల్లీ: త్రిపుర కొత్త ముఖ్యమంత్రిగా పార్లమెంటు సభ్యుడు (రాజ్యసభ) డాక్టర్ మాణిక్ సాహా ను బీజేపీ అధిష్ఠానం ప్రకటించింది. బిప్లబ్ కుమార్ దేబ్ శనివారం రాజీనామా చేయడంతో కొత్త సీఎం పేరును పార్టీ ప్రకటిం చింది. మాణిక్ సాహా సీఎంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. లెజిస్లేచర్ పార్టీ నేతగా ఎన్నికైన డాక్టర్ మానిక్ సహాకు బిప్లవ్ కుమార్ దేబ్ ఒక ట్వీట్‌లో అభినందనలు తెలిపారు. (మిగతా 2లో..)

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

## బహుజనులు భయాన్ని వీడి..

# రాజ్యాధికారాన్ని సాధించాలి



(మొదటి పేజీ తరువాయి)

బహుజనులను ప్రభుత్వ అల్లుళ్ళు అని సంభోదించాడని అప్పుడు తనకు అర్థం కాలేదని కానీ దానర్థం అల్లుళ్ల మాదిరిగా కొంత మనకు ఇచ్చి మిగతా మొత్తం బహుజనేతరులు తీసుకుంటున్నారన్నారు.ప్రస్తుత జనాభా ప్రకారం దేశ జనాభా లో ఎస్ సి ల శాతం 20గా, ఎస్ టి ల శాతం 9 గా ఉందని, అదే దామాషా ప్రకారం అన్నింటిలో మనకు రిజర్వేషన్లు, రీప్రజెంటేషన్లు ఉండాలన్నది స్నేహ సంస్థ ల అభిమతం అన్నారు. ఒక ఛానల్ యజమాని గతంలో మీ(బహుజనుల) సమస్యలు చూపించుకోవడానికి మీరే ఒక ఛానల్ పెట్టుకోవచ్చుకదా అన్న మాటకు ప్రతి రూపమే స్నేహ టివి, మాస్టర్ కీ టివి, ప్రజాపాలన పత్రిక అని అన్నారు. అంబేద్కర్ బొమ్మను 24 గంటల పాటు చూపాలన్నదే తమ అభిమతమని, అంబేద్కర్ ఆశయాలను అందరికి తెలియజేసే ఉద్దేశ్యం తో, బహుజన నాయకుల చరిత్రలు ప్రతీ ఒక్కరికి తెలియజేయాలన్న సంకల్పంతో మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ప్రశ్న మాది లక్ష మీది వంటి వినూత్న కార్యక్రమాలతో బహుజనులకు బహుజన నాయకుల చరిత్ర లు తెలియ జేస్తూ ముందుకు సాగుతున్న మాస్టర్ కీ ఛానల్ శాటిలైట్ ఛానల్ గా మారడానికి ప్రతీ ఒక్క బహుజనులు కనీసం పదివేల రూపాయల విలువ గల షేర్లు కొని ఛానల్ అభివృద్ధి కి సహకరించాలన్నారు. కష్టపడి పనిచేసే తత్వం ఒక్క బహుజనులకే సొంతమని ప్రతీ డిపార్ట్ మెంట్ లో ఎస్ సి, ఎస్ టి, బీసి లు ఉన్నారన్నారు. ఛానల్ అభివృద్ధి కి తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు.

**బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ....**

యూనియన్ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. తన తల్లి అడిగిన ఒక్క ప్రశ్నతో తన బహుజన ఉద్యమ పయనం మొదలైందని, జీవితం లో ఏం సాధించాలనుకుంటున్నావ్ అని తన మాతృమూర్తి తనను ప్రశ్నించిందని, తాను డిపార్ట్ మెంట్ లో పనిచేస్తున్నప్పుడే తాను ధనికులను కాపాడుతున్నానా లేక నిరుపేదలైన బహుజనులనా అన్న అనుమానం ఉండేదని,గ్రామాల్లో పుట్టి వివక్షత ను ఎదుర్కొన్న ప్రతీ ఒక్కరూ భయాన్ని వీడి పోరాడాలాన్నారు. హార్వర్డ్ యూనివర్సిటీ లో చదువుకున్న తనకు బహుజనుల కష్టాలు తీరాలంటే అంబేద్కర్ చెప్పినట్లు పొలిటికల్ కీ ఈజ్ ది మాస్టర్ కీ అని ఉద్యోగాన్ని వీడి రాజకీయాలలో చేరినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పెద్ద ప్రాజెక్టు లలో ఒక్కరు కూడా బహుజన కాంట్రాక్టర్ లేడని, దేశ జనాభా లో 80 శాతానికి పైగా ఉన్న బహుజనులలో ఒక్క కాంట్రాక్టర్ లేకపోవడం విడ్డురం అన్నారు. తదుపరి యూనియన్ బ్యాంక్ ఎస్



సి ఎస్ టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ప్రకటించారు. అప్పటివరకు పనిచేసిన పాత కమిటీ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు హరిపాద శ్రీనివాస్, బల్ల రమేష్, నల్ల రవి కుమార్, వెంకటేశ్వర్ రావు, రాజేంద్ర కుమార్, శ్రీనివాస్ రావు, వి. కె రాయ్, హేమ చంద్ర, రవీందర్, చిరంజీవి, రూపేష్, విజయ్ కుమార్, తల్వార్, చంద్రశేఖర్, కమలాకర్, శ్రీనివాస్ రావు, నరేంద్ర కుమార్ కాలే లతో పాటు గా ఎక్స్ ఆంధ్ర బ్యాంక్ డీజీఎం ప్రస్తుత స్నేహ గ్రూప్ డైరెక్టర్ ఫైనాన్స్ సుబ్బారావు, లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ ప్రెసిడెంట్ ఇనుగాల భీం రావు, దేశంలోని పలు రాష్ట్రాల నుండి వచ్చిన యూనియన్ బ్యాంక్ ఎస్ సి ఎస్ టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రెండు వేల మంది వరకు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి: ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి

నరసాపురం, మే 14 (ప్రజాపాలన ప్రతినిధి). : గడప గడపకు సంక్షేమం, అర్హులందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నరసాపురం మండలం గొంది గ్రామంలో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొన్నారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రూ.20 లక్షల రూపాయలతో నిర్మించిన శింగంశెట్టి కాలువ రహదారికి ప్రారంభోత్సవం చేశారు. రూ.16



లక్షల రూపాయలతో నిర్మించే బీసీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలు మారుస్తున్నామన్నారు. మన బడి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా 11 లక్షల 50 వేల రూపాయలతో అభివృద్ధి చేసిన ఎంపీపీ స్కూల్,30 లక్షల రూపాయలతో నిర్మించిన అంతర్గత సిసి రహదారుల ప్రారంభోత్సవం చేశారు. 7 లక్షల రూపాయలతో అసంపూర్తిగా ఉన్న యస్.సి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి,3 లక్షల రూపాయలతో అసంపూర్తిగా ఉన్న డ్వాక్రా భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని,సంక్షేమ కార్యక్రమాల అమలు సక్రమంగా జరుగుతుందని ప్రతీ ఇంటికి వెళ్ళినప్పుడు చెప్తుంటే చాలా సంతోషంగా ఉందని చీప్ విప్ ప్రసాదరాజు అన్నారు.సీఎం జగన్ ని ఎదుర్కోవడానికి అన్ని రాజకీయ పార్టీలు పొత్తుల కోసం పరిగేడుతున్నాయని అన్నారు. డ్రైన్స్,రోడ్స్, బిల్డింగ్స్ ,మంచినీటికి, స్మశాన వాటిక ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు 2 కోట్ల 37 లక్షలు ఖర్చు చేస్తున్నామన్నారు.తదుపరి గొంది గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ అధికారులు, వాలంటీర్లతో సమీక్షలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాబత్తుల రవి కుమార్, బర్రి శంకర్,జడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోని,యర్రంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీటీసీ ప్రసన్న కుమార్,మద్దాల శ్రీకృష్ణ ఆంజనేయులు, పెదపాటి శ్రీను,పెదపాటి రమేష్,మోకా కృష్ణ,వర్ధనపు రాజశేఖర్,పెదపాటి ప్రసాద్,అంగాడి ధర్మారావు,మద్దాల నాగేంద్ర,కడలి రాంబాబు, యర్రంశెట్టి నరేష్,యర్రంశెట్టి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ సర్కార్ తీరుపై కేంద్ర ఆర్థిక శాఖ ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

రూ.27,325 కోట్ల అప్పు కావాలని సీఎం జగన్ కోరడం చర్చనీయాంశంగా మారింది. కేంద్రం ఫిబ్రవరి 8వ తేదీ వరకు అనుమతిచ్చిన రూ.40,655 కోట్ల అప్పును రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఆర్‌బీఐలో సెక్యూరిటీలు వేలం వేయడం ద్వారా మాత్రమే తెచ్చింది. ఈఏపీలు, నాబార్డు, ఎన్‌సీడీసీ రూపంలో తీసుకున్న అప్పులను, ఉద్యోగులకు సంబంధించి వాడుకున్న జీపీఎఫ్, ఏపీజీఎల్‌ఐ నిధులను కూడా కలిపితే... మరో రూ.20వేల కోట్ల వరకు ఉంటాయి. 2021 ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు 9 నెలల్లో జగన్ ప్రభుత్వం రూ.58,142 కోట్ల అప్పులు చేసినట్టు డిసెంబరు నెలకు సంబంధించిన నివేదికలో 'కాగ్' వెల్లడించింది. అంటే, కేంద్రం ఇచ్చిన అనుమతులకంటే వైసీపీ ప్రభుత్వం రూ.18,000 కోట్ల అప్పులు అదనంగా చేసింది.రూ.4.13 లక్షల కోట్లకు పబ్లిక్ డెట్ ప్రభుత్వం వెల్లడించిన లెక్కల ప్రకారం 2021 మార్చి 31వ తేదీ నాటికి రాష్ట్ర పబ్లిక్ డెట్ రూ.3.55 లక్షల కోట్లుగా ఉంది. ఆ తర్వాతి 9 నెలల్లో రూ.58,142 కోట్ల అప్పు చేసినట్టు కాగ్ స్వయంగా వెల్లడించింది. వెరసి... ప్రస్తుతం రాష్ట్ర పబ్లిక్ డెట్ రూ.4.13 లక్షల కోట్లకు చేరుకుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 293(3) ప్రకారం ఈ అప్పు మొత్తానికి కౌంటర్ గ్యారంటీ ఉన్నట్టే. రాష్ట్రంలో కార్పొరేషన్లను అడ్డం పెట్టుకుని జగన్ సర్కార్ చేస్తున్న అప్పుల స్కామ్‌పై కేంద్రానికి ఇప్పటికే అనేక ఫిర్యాదులు అందాయి.

## రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ చార్జీలు,నిత్యావసర ధరలు ఆర్టీసీ చార్జీలు పెంపుదలను వ్యతిరేకిస్తూ క్యాండిల్స్, అగ్గిపెట్ట,విసనకర్రలతో వినూత్న రీతిలో నిరసన

వినుకొండ మే 14 (ప్రజాపాలన ప్రతినిధి):పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలం జంగాలపల్లి గ్రామంలోరాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మరియు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు ఆదేశాల మేరకునూజెండ్ల మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మీసాల మురళీ కృష్ణ యాదవ్ అధ్యక్షతనబాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం నూజెండ్ల మండలం జంగాలపల్లి గ్రామంలోరాష్ట్రంలో పెరిగిన విద్యుత్




చార్జీలు,నిత్యావసర ధరలు ఆర్టీసీ చార్జీలు పెంపుదలను వ్యతిరేకిస్తూ క్యాండిల్స్, అగ్గిపెట్ట,విసనకర్రలతో, వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయలపాటి పేరయ్య పల్నాడు జిల్లా తెలుగురైతు అధికార ప్రతినిధి బచ్చు అంజి రెడ్డి కాకాని వీరాంజనేయులు కుంట కోటిరెడ్డి పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కొరపాటి ప్రసాద్ వినుకొండ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బత్తుల గోవింద రాజు లు మండల తెలుగు యువత అధ్యక్షులు మేదరమెట్ల అనిల్ కుమార్ రోడ్డ నారాయణరెడ్డి నంబుల పాపారావు జంగాల పల్లి సర్పంచ్ కూచిపూడివెంకటేశ్వర్లు పోక సుబ్బారావు పోక కోటేశ్వరావు కూచిపూడి కోటేశ్వరావు ఎస్సీ నాయకులు మరియు బాబు గ్రామతెలుగు యువత నాయకులు మైనేని రాకేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా నిశ్శంకరావు శ్రీనివాసరావు అధ్యక్షతన భారీ నిరసన ర్యాలీ



వినుకొండ మే 14 (ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు సూచన మేరకు వినుకొండ నియోజకవర్గ సమన్వయకర్త నిశ్శంకరావు శ్రీనివాసరావు అధ్యక్షతన లిభారీ నిరసన ర్యాలీలి చేపట్టారు. నిశ్శంకరావు శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో జనసేన పార్టీ అధికారంలోకి రానున్నదని,జనసేన పార్టీ అధికారంలోకి రాగానే మహిళలు సమాజంలో స్వేచ్ఛగా తిరిగే విధంగా వారి రక్షణ కోసం బలమైన చట్టాలను తీసుకువస్తామని, రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలకు భాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ వీరామహిళ నాయకురాలు ఎనుమల పద్మ మాట్లాడుతూ జనసేన పార్టీ మాత్రమే మహిళలకు రక్షణ కల్పిస్తుంది, రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ ని అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలందరు సహాకరించాలని,మరో వీరామహిళ సునీత మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించలేని చేతకాని ముఖ్యమంత్రి రాజీనామా చేయ్యాలని డిమాండ్ చేశారు. మరియు లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి నక్కా రమణారావు మాట్లాడుతూ దశ లేని దిశా చట్టాలెందుకని,వెంటనే ముఖ్యమంత్రి బలమైన చట్టాలను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిరానా మర్చంట్ అసోసియేషన్ సభ్యులకు నల్లబెల్లం విక్రయాలపై అవగాహన సదస్సు



వినుకొండ మే 14 (ప్రజాపాలన ప్రతినిధి):వినుకొండ కిరాణా వర్తకులు తమ షాపుల యందు నల్లబెల్లం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ , రూరల్ సిఐలు అశోక్ బాబు ,రమేష్ బాబు తెలిపారు. స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వినుకొండ నియోజకవర్గ కిరానా మర్చంట్ అసోసియేషన్ సభ్యులకు నల్లబెల్లం విక్రయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ,రూరల్ సిఐలు అశోక్ బాబు ,రమేష్ బాబులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాటుసారా కాయడం గాని విక్రయించడం గాని చట్టరీత్యా నేరమని తమకు రాబడిన సమాచారం ప్రకారం కొంతమంది కిరాణా వర్తకులు నాటు సారా తయారీ దారులకు నల్ల బెల్లం విక్రయాలు చేస్తున్నారని తెలిసిందని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పరిమితులకు మించి ఎటువంటి అనుమతులు లేకుండా నల్ల బెల్లం అమ్మడం చట్టరీత్యా నేరమని ప్రభుత్వ నియమ నిబంధనలు వ్యతిరేకించి ఎవరైనా నల్లబెల్లం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

## నాటు సారా తయారీ పై ఉక్కుపాదం

**పది కేజీల బెల్లం కన్నా ఎక్కువ తీసుకునే వారి పేర్లు నమోదు**




మచిలీపట్నం మే 14 ప్రజాపాలన :మచిలీపట్నం శనివారం సుకర్లబాద్ పోలీసు కళ్యాణ మండపం లో బందరు సబ్ డివిజన్ పరిధిలోని వివిధ వర్తక సంఘాలు వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ప్రజారోగ్యానికి హాని కలిగించే నాటుసారా తయారీలో వాడే బెల్లము ,నల్ల బెల్లమును ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. పోలీసులకు సహకరిస్తూ మీ వ్యాపారాలు చట్టపరిధిలో నిర్వహించుకోండి, ముద్దాయిలకు సహకరించి మీరు ముద్దాయిలు అవ్వకండి అని అన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 12 మంది బెల్లం వ్యాపారస్తుల పై ప్రొహిబిషన్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది తెలిపారు.

## సారా బట్టీలపై పోలీసులు దాడి



వినుకొండ మే 14 (ప్రజాపాలన ప్రతినిధి):బొల్లాపల్లి మండలం పలుకూరు గ్రామ సమీపంలో నాటు సారా బట్టీలపై పోలీసులు దాడి చేయగా సారా తయారీకి సిద్ధంగా ఉన్న 1600 లీటర్ల బెల్లం ఊట ధ్వసం 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని ఒకరిని అదుపులోకి తీసుకొని కేస్ నమోదు చేసినట్లు బొల్లాపల్లి ఎస్ ఐ రవీంద్రరెడ్డి మరియు సెబ్ అధికారులు తెలిపారు.

## త్రిపుర కొత్త ముఖ్యమంత్రిగా మాణిక్ సాహా

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని నరేంద్ర మోదీ విజన్, ఆయన నాయకత్వంలో త్రిపుర అభ్యుదయ పథంలో సాగుతుందనే నమ్మకం తనకుందని ఆయన అన్నారు. 2023లో త్రిపుర అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో నాయకత్వం మార్పు ప్రాధాన్యం సంతరించుకుంది.దీనికి ముందు శుక్రవారంనాడు బిప్లబ్ కుమార్‌ను ఢిల్లీకి పిలిపించి సీఎం పదవికి రాజానామా చేయాల్సిందిగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశించారు. అనంతరం కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాను కూడా బిప్లబ్ దేబ్ కలుసుకున్నారు. ఆ క్రమంలోనే బిప్లబ్ కుమార్ దేబ్ శనివారంనాడు గవర్నర్ సత్యదేవ్ నారాయణ్ ఆర్యను కలిసిహెూ రాజీనామాను సమర్పించారు. ఆ వెనువెంటనే కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్, పార్టీ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డేలు కేంద్ర పరిశీలకులుగా అగర్తలా చేరుకున్నారు. అనంతరం లెజిస్లేచర్ పార్టీ నేతగా డాక్టర్ మానిక్ సహా ఎన్నికయ్యారు. వృత్తిరీత్యా డెంటిస్ట్ అయిన సాహా.. ఈ ఏడాది త్రిపుర నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. తొలుత కాంగ్రెస్ పార్టీలో ఉన్న సాహా 2016లో ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. 2020లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడయ్యారు.

# విద్యుత్ రంగంలో మూడు దశాబ్దాలుగా లేని "గుర్తింపు కార్మిక సంఘం"అనే అంశాన్ని తెరమీదకు తీసుకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం



పల్నాడు జిల్లా.మే 14 (ప్రజాపాలన ప్రతినిధి) :రాష్ట్రంలో అత్యంత కీలకమైన విద్యుత్ రంగంలో మూడు దశాబ్దాలుగా లేని "గుర్తింపు కార్మిక సంఘం"అనే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెరమీదకు తీసుకు వచ్చిన అంశం తెలుస్తోంది. సమగ్రమైన సమాచారము ప్రకారమే గురువారం రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ కమీషనర్ ఛాంబర్ లో విద్యుత్ రంగంలో ఉన్న కార్మిక సంఘాలు ప్రతినిధుల తో సమావేశం జరిగింది. ఈ యొక్క సమావేశంలో "సీక్రెట్ ఓటింగ్"నిర్వహించే అంశాలపై పదకుండు కార్మికసంఘాల అభిప్రాయం తీసుకున్నారు అని తెలిసింది.అసలు విద్యుత్ రంగ సంస్థలో మూడు దశాబ్దాలుగా ఎందుకు కార్మిక సంఘాలకు ఎన్నికలు జరపలేదు అనే అంశం కూడా ప్రస్తావనకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఎ. పి. యస్. ఈ. బోర్డు ఉమ్మడిరాష్ట్రంలో సుమారుగా మూడు దశాబ్దాల క్రితం కార్మిక సంఘాల కు "సీక్రెట్ ఓటింగ్"విధానం జరిగిన అంశం తెలుస్తోంది. తదనంతరం ఈ సంస్థలో ఉన్న కొన్ని కార్మిక సంఘాల ప్రతినిధులకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఎవరు అధికారం ఉంటే వారికి కూడా గుర్తింపు అని లేఖలు జారీ చేశారు ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఐ. యన్. టి యూ. సి అనుబంధ సంస్థకి, తెలుగుదేశం పార్టీ అధికారంలోఉన్నప్పుడు తెలుగునాడు కార్మిక సంఘానికి, వై. యస్. ఆర్ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు వై. యస్. ఆర్ కార్మిక సంఘం కి గుర్తింపు ఇచ్చారు. ఈ నాలుగు కార్మిక సంఘాలు నాయకులు మాత్రమే "ఫుల్ టైం"అనే పర్మిషన్ తీసుకుంటున్నారు. నిరంతరం కార్మికుల కు జరుగుతున్న అన్యాయాన్ని మరియూ చట్టం ప్రకారం కార్మికుల కు చెందవలసిన అంశాలను యాజమాన్యం ముందుకు తీసుకువెళ్లే ఏ. ఐ. టి. యూ. సి, సి. ఐ. టి. యూ మరీ ముఖ్యంగా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన భారతీయ మాజ్దూర్ సంఘ్ అనుబంధ సంఘాలకు ఎటువంటి "ప్రివేలేజీ" లేకుండా చేస్తున్నారు అని తెలుస్తోంది.

లిఅసలు విద్యుత్ రంగంలో ఏమి జరుగుతోంది?

విద్యుత్ రంగంలో కార్మిక సంఘాల కంటే "కులాలకు సంబంధించిన వెల్ఫేర్ అసోసియేషన్"లు బలంగా ఉన్నాయి.ముఖ్యంగా ఉద్యోగుల సర్వీస్ రిజిస్టర్ లో పూరించే "కులము"అనే అంశం ప్రామాణికముగానే తీసుకుని పనిచేస్తున్నాయి అనుటలో సందేశం లేదు.ముఖ్యంగా షెడ్యూల్ కులాలకు చెందిన అసోసియేషన్, షెడ్యూల్ తెగల కు సంబంధించిన అసోసియేషన్, ముస్లిం కి సంబంధించిన అసోసియేషన్, కాపుబలిజ ఉద్యోగుల అసోసియేషన్, వెనుకబడిన తరగతుల కి చెందిన అసోసియేషన్ లు వీటిని నడిపే నాయకులు ఎక్కువగా "అధికారులే"కావడంతో అసోసియేషన్ ద్వారానే ఇప్పటివరకు వారి వారి పనులు చక్కబెడుతున్నారు అని తెలుస్తోంది. ఇప్పుడే గుర్తింపు అనే అంశం ఎందుకు వచ్చింది? జాయింట్ యాక్షన్ కమిటీ లోని రాజకీయ పార్టీల అనుబంధ సంఘాల నాయకుల కు "ఫుల్ టైం" అనుమతులు మంజూరు చేయడం తో అసలు సమస్య మొదలైనది, ముఖ్యంగా ఎ. ఐ. టి. యూ. సి, బి. యమ్. యస్ సంఘాలు కార్మిక సంఘాల కి ఎన్నికలు సీక్రెట్ ఓటింగ్ జరపాలని కోరారు.దీనితో కార్మిక శాఖ వారు ప్రక్రియ మొదలు పెట్టారు అని తెలుస్తోంది. దీనివల్ల యాజమాన్యం కార్మికుల సమస్యలను వెంట వెంటనే పరిష్కరించటానికి అవకాశం ఉంటుంది అని విద్యుత్ రంగంలోని కార్మిక సంఘాలు భావిస్తున్నారు.

## రాజ్ భవన్ ముట్టడి రణరంగం




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆనంద రావును వెంటనే రీకాల్ చేయాలని జరిగిన రాజ్ భవన్ ముట్టడి రణరంగం.ధర్నా చౌక్ లోనే విద్యార్థి, యువజన సంఘాల నాయకులను ఆక్రమంగా అరెస్టు చేసిన పోలీసులు.అరెస్టులతో ఉద్యమాలను అణచలేరు.రాష్ట్రాన్ని పోలీస్ రాజ్యంగా మార్చిన జగన్ ప్రభుత్వం.కర్నూలు జిల్లా రాయలసీమ యూనివర్సిటీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను అరికట్టాలని, వైస్ ఛాన్సలర్ ఆనంద రావును వెంటనే రీకాల్ చేయాలని, రాష్ట్రంలో యూనివర్సిటీల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పి డి ఎస్ యు ,ఎ ఐ ఎస్ ఎఫ్ ,ఎస్ ఎఫ్ ఐ,డి ఎస్ ఎఫ్ ,బి డి ఎస్ ఎఫ్ , ఎ ఐ వై ఎఫ్,డి వై ఎఫ్ ఐ సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు విజయవాడ ధర్నా చౌక్ వద్ద ఆందోళన చేస్తున్న 40 మందిని పోలీసులు ఆక్రమంగా అరెస్టు చేసి 1టౌన్ మరియు భవానీపురం పోలీస్ స్టేషన్ లకు తరలించారు. మూడు రోజులు ముందు నుండే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాల నాయకులను అరెస్టు చేశారు. విజయవాడ రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ తో పాటు ధర్నా చౌక్, రాజ్ భవన్ పరిసరాలను పోలీస్ వలయంగా మర్చివేసారు. ఎక్కడికక్కడ విద్యార్థి , యువకులను నిర్బంధించారు. విజయవాడ నగరాన్ని పోలీస్ లతో నింపేశారు. రాజ్ భవన్ వైపు వెళ్ళకుండానే ధర్నా చౌక్ లోనే పి డి ఎస్ యు ,ఎ ఐ ఎస్ ఎఫ్ ,ఎస్ ఎఫ్ ఐ,డి ఎస్ ఎఫ్ ,బి డి ఎస్ ఎఫ్ , ఎ ఐ వై ఎఫ్,డి వై ఎఫ్ ఐ సంఘాల తదితర విద్యార్థి యువజన సంఘాల నాయకులను అరెస్టు చేశారు. విద్యార్థి, యువజన సంఘాల నాయకులను ఆక్రమంగా అరెస్టు చేయడాన్ని పి డి ఎస్ యు జాతీయ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ రామకృష్ణ, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు కుటుంబరావు తీవ్రంగా ఖండించారు. 1టౌన్ పోలీస్ స్టేషన్ మరియు భవానీ పురం పోలీస్ స్టేషన్ లో నిర్బంధించిన విద్యార్థి, యువజన సంఘాల నాయకులను పరామర్శించారు. అరెస్టు చేసిన వారందరిని బేషరతుగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు..

## 150 లీటర్ల మజ్జిగ పంపిణీ



కారంపూడి...మే14...ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ లో వాసవి సేవాదళ్ చలివేంద్రం వద్ద సురె శశి జ్ఞాపకార్థం 150 లీటర్లు మజ్జిగ పంపిణీ చేసిన మండల వాసవి సేవాదళ్ సభ్యులు వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు భవరిశెట్టి రామారావు మాట్లాడుతూ వాసవి సేవాదళ్ పర్యవేక్షణలో దాతలు స్వచ్ఛందంగా సేవా కార్యక్రమానికి ముందుకు వచ్చి ప్రజల దాహార్తిని తీర్చేందుకు అనేక సేవా కార్యక్రమాలకు దాతలు సహకరిస్తున్నారని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సురె వెంకటేశ్వర్లు సురె సీత సురె పరమేశ్వరరావు మహిళా విభాగం అధ్యక్షురాలు గుండా నాగమల్లేశ్వరి ప్రధాన కార్యదర్శి చిన్ని లక్ష్మి ట్రెజరర్ మాడిశెట్టి పుష్పలత గౌరవ అధ్యక్షురాలు ఏచూరి విజయలక్ష్మి కన్వీనర్ బవరిశెట్టి సీతామహాలక్ష్మి కార్యదర్శులు దేవిశెట్టి కృష్ణవేణి కరాలపాటి లీల అడిషనల్ ట్రెజర్ మండవ మల్లేశ్వరి ఉపాధ్యక్షురాలు భవనారి అనంతలక్ష్మి డి కృష్ణ వేణి కోఆర్డినేటర్ సురె స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీకార్యక్రమంలోఎమ్మెల్యే



జగ్గయ్యపేట మే 14 ప్రజా పాలన ప్రతినిధి: రావిరాల గ్రామంలో నవరత్నాల్లో పేదలందరికీ ఇళ్ళులో భాగంగా లబ్ధిదారులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభానుఇళ్ల పట్టాలను పంపిణీ చేశారుఈ సందర్భంగా అయనమాట్లాడుతూ నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఇళ్ల పట్టాల పంపిణీ పండుగల జరుగుతుందని రావిరాల గ్రామంలో 110 ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుంది అని, లబ్దిదారులు అందరూ త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు కావాల్సిన సిమెంటు ,ఇసుక అన్ని కూడా అందుబాటులోనే ఉన్నాయని,ఇళ్ల నిర్మాణ విషయంలో అడ్డంకులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, త్వరలోనే రోడ్లు,డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాగే ఎవరైతే ముందుగా ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకుం టారో వారికి తమ వంతు బహుమతిగా పదివేల రూ పాయలు అందిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వర రా వు,సర్పంచ్ లాహెూరీ నరసింహారావు, పెనుగంచిప్రోలు దేవస్థానం చైర్మన్ ఇంజం కేశవరావు,గ్రామ ప్రెసిడెంట్ నారికెళ్ళ నాగభూషణం,మాజీ సర్పంచ్ వడకొప్పుల మల్లికార్జున్,వార్డ్ మెంబర్స్ కవిత,చిన్న వెంకటేశ్వర్లు, కలిషా,బాణవతు నాగరాజు,గ్రామ నాయకులు బా ణవతు పాండు, శ్రీను,కొప్పుల యోహాను,తోటశ్రీను ,రాంబాబు,మహా లక్ష్మణుడు మరియు రెవెన్యూ అ ధికారులు పాల్గొన్నారు.

## ఎస్సై గోపాలకృష్ణ అంత్యక్రియల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



పెనుగంచిప్రోలు మే 14 ప్రజాపాలన ప్రతినిధి:మండ లపరిధిలో నవాబు పేట గ్రామ వాసి అయిన ముత్తవ రపు గోపాల్ కృష్ణ కాకినాడ జిల్లా సర్పవరం సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ ఆకాల మరణం పొందారు స్వగ్రామంలో పోలీసు అధికార లాంఛనాలతో జరుగుతున్న వారి అంతిమ కార్యక్రమంలోఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు సామినేని ఉదయభానువారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి తదనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలి యచేశారు.

## అన్నదాతల సేవలు చిరస్మరణీయం



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : పేదలకు పరోపకారం చేసే అన్నదాతల సేవలు చిరస్మరణీయమని, దాతల సహకారం నిరుపమానమని శ్రీగోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీబాబు కొనియాడారు. ఈ మేరకు శనివారం గాంధీనగర్, రైల్వే స్టేషన్, బి.ఆర్.టీ.సీ రోడ్డు, వాంబే కాలనీ మాతృదేవోభవ వృద్ధుల ఆశ్రమాలలో కమిటీ సభ్యులు డాక్టర్ రవి చేతులమీదుగా పూజాకార్యక్రమం అన్నవితరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో, దాతల సహకారంతో గత సంవత్సరం కాలంగా కొన్ని వేలమందికి పైగా పేదలకు, బాలలకు, వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.దాత సోమల కార్తిక్ చంద్ర సహకారంతో పేదలకు అన్నవితరణ కార్యక్రమం చేశామని, పేదలకు పరోపకారం చేసే దాతలు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు,దత్తి జ్యోతి, పబత్తి కృష్ణ, పరిశే శ్రీనివాస్, యర్రంశెట్టి శ్రీనివాస్, ఏనుగుల వెంకట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర అధ్యాపకురాలికి డాక్టరేట్



నరసాపురం, మే 14 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉద్యోగినుల ఆదాయం, వ్యయం, పెట్టుబడుల నమూనాపై పరిశోధనలు జరిపి డాక్టరేట్ సాధించారు స్వర్ణాంధ్ర కళాశాలకు చెందిన అధ్యాపకురాలు ఓసూరి వెంకట అలివేలుమంగా శ్రీదేవి. వివరాల్లోకి వెళితే నరసాపురం మండలం సీతారాంపురంలోని స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అటానమస్ కళాశాలలో ఎంబీఏ డిపార్టుమెంటులో అధ్యాపకురాలుగా పనిచేస్తున్న ఓసూరి వెంకట అలివేలుమంగా శ్రీదేవి పశ్చిమగోదావరి జిల్లా ఉద్యోగినుల ఆదాయం వ్యయం పెట్టుబడుల నమూనాలపై ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ జి.వి చలం ఆధ్వర్యంలో పరిశోధనలు పూర్తిచేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతకు స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ కె వి సత్యనారాయణ (కెవస్), ట్రెజరర్ కె.వెంకటేశ్వర స్వామి, పాలకవర్గసభ్యులు అడ్డాల శ్రీహరి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, డిపార్టుమెంటు విభాగాధిపతి, తోటి అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు తన అభినందనలు తెలియజేశారు.

## భక్తులకు మెరుగైన సేవలు అందించాలి



భీమవరం, మే14 (ప్రజాపాలన ప్రతినిధి) :భక్తులకు మెరుగైన సేవలు అందించి మంచిపేరు తెచ్చుకోవాలని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకవర్గానికి శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ సూచించారు. భీమవరం మండలం తాడేరు గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయానికి ప్రభుత్వం నూతన కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈసందర్భంగా ఆలయ నూతన కమిటీ చైర్మన్ తిరుమల నాగేశ్వరరావు, ధర్మ కర్తలు కుప్పాల వెంకటేశ్వరరావు , గెల్లు కోటేశ్వరరావు, కారింకి మహేష్ బాబు, దాసరి పద్మావతి, కాంద్రేగుల తేరే జమ, చావలి సత్య శివ వరప్రసాదులు శనివారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల యూత్ అధ్యక్షులు నామన మహేష్ ,చామన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్క్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 15, మే 2022

# ఆరోగ్య సర్వేలలో శుభాశుభాలు

కోట్లాది ప్రజలు ఇప్పటికీ కటిక పేదరికంలో కునారిల్లుతున్నారు. ప్రతీ కుటుంబమూ తన ఆదాయంలో అధిక మొత్తాన్ని ఆహారం కోసమే వెచ్చిస్తోంది. అత్యధిక మహిళలు రక్త హీనతతో బాధపడుతున్నారు. పోషకాహార లోపంతో చాలా మంది బాలల ఎదుగుదల గిడసబారిపోయింది. ఆహార లోటు దారిద్ర్యానికి ఒక నిర్ణయాత్మక సూచకం. ఆ పేద ప్రజల శ్రేయస్సును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం మరచిపోయింది. పిడికెడు మెతుకులకు అల్లాడుతున్న పేదలను ప్రభుత్వం పట్టించుకుంటుందా? 2019–21 ఆర్థిక సంవత్సరాలలో 'జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే–5' (క్లుప్తంగా ఆరోగ్య సర్వే–5)ను నిర్వహించారు. ఆరోగ్య సర్వే–4ను 2015–16 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించారు. ఉభయ సర్వేల సందర్భంలోనూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే అధికారంలో ఉంది. రెండు సర్వేల మధ్యకాలంలో చోటు చేసుకున్న మార్పులు, నాల్గవ సర్వే దాకా అనుసరించిన విధానాల ప్రభావంతోపాటు, నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరించిన విధానాల పర్యవసానాలను కూడ ప్రతిబింబించాయని చెప్పవచ్చు. నాల్గవ సర్వేలో వలే ఐదవ సర్వేలో సైతం కీలక సూచకాలు– జనాభా, కుటుంబాల వివరాలు, అక్షరాస్యత, వివాహం, ప్రజనన శక్తి, తల్లీబిడ్డల ఆరోగ్యం, టీకాలు, వైద్య చికిత్సా పద్ధతుల నాణ్యత, రక్త హీనత, మహిళా సాధికారత, పొగాకు ఉత్పత్తుల వాడకం, మద్య సేవనం మొదలైనవి. ఈ రెండు సర్వేల నడుమ కాలం నాలుగు సంవత్సరాలు. ఈ నివేదికలు వెల్లడించిన అంకెలు గణాంక సంబంధ అంచనాలు. రెండు సర్వేల నిర్వహణకు ఒకే పద్ధతిని అనుసరించారు. సంఖ్యలలో మార్పులు ప్రయోజనకరమైన పాఠాలు చెప్పుతున్నాయి. కొన్ని మార్పులు మనకు గర్వకారణం. మరికొన్ని నిరుత్సాహాన్ని కలిగిస్తున్నాయి. ఇంకొన్ని సందేహాలు, ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. పెద్ద శుభవార్త ఏమిటంటే మొత్తం కాన్పుల రేటు 2.2 నుంచి (ఒక్కో మహిళకు పుట్టే పిల్లలు) 2.0కి పడిపోయింది. భారత జనాభా ప్రస్తుతానికి ఆందోళనకరమైన రీతిలో పెరగడం లేదు. ఊహించిన దానికంటే ముందుగానే స్థిరీకరణ అయ్యే అవకాశముంది. ఇది నిస్సందేహంగా శుభ పరిణామం. 88.6 శాతం మంది పిల్లలు ఆస్పత్రులలో పుడుతున్నారు. ఆరోగ్య సర్వే–4లో ఇటువంటి వారి శాతం 78.9 శాతం మాత్రమే. భారతీయులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని వారు ఆడపిల్లలు పుట్టాలనే కోరుకొంటున్నారు. లింగనిష్పత్తి (ప్రతీ 1000 మంది పురుషులకు స్త్రీలు) 991 నుంచి 1020కి పెరిగింది. 2015–16లో దేశ జనాభాలో 88 శాతం మంది విద్యుత్ వసతి ఉన్న గృహాలలో నివసిస్తున్నారు. మోదీ పాలనలో వీరి శాతం 96.8 శాతానికి పెరిగింది (రోమ్ నగరం ఒక్క రోజులో నిర్మాణమవలేదు సుమా!). కొద్ది మంది యువతీ యువకులు మాత్రమే తమ తమ చట్టబద్ధ వివాహ వయస్సు 18, 21 సంవత్సరాల లోపు పెళ్ళి చేసుకొంటున్నారు. అయితే 23.3 శాతం మంది స్త్రీలు 18 ఏళ్ల వయస్సు లోపే వివాహం చేసుకుంటున్నారు. లక్షిత మార్పుకు ఇంకా చాలాదూరం ప్రయాణించవలసి ఉంది. భారత జనాభాలో సగం మంది పది సంవత్సరాల పాఠశాల విద్య పూర్తి చేయని వారే అనేది నిస్సందేహంగా ఒక పెద్ద దుర్వార్త. స్త్రీలలో 59 శాతం మంది, పురుషులలో 49.8 శాతం మంది తమ పాఠశాల విద్యను పూర్తి చేసుకోవడం లేదు. ఏడు దశాబ్దాల స్వాతంత్ర్యం అనంతరం కూడా దేశ జనాభాలో సగం మంది 21వ శతాబ్ది ఉద్యోగాలు, వ్యాపారాలకు అనర్హులుగా ఉన్నారు. ఉన్నత విద్య, అధునాతన సాంకేతికతల వినియోగ నైపుణ్యాలు సగం మంది భారతీయులకు అందకపోవడం ఎంతైనా శోచనీయం. భారత ప్రజలలో అత్యధికులు ఇంకా యువ వయస్సులో ఉన్నవారే (15 సంవత్సరాల వయస్సులోపు వారు 26.5 శాతం మంది ఉన్నారు). అయితే యువ, వృద్ధ భారతీయుల నిష్పత్తి తగ్గిపోతోంది. అంటే వృద్ధ జనాభా పెరిగిపోతోంది. మనం గొప్పగా చెప్పుకుంటున్న 'జనాభా లబ్ధి' ఇంకెంతో కాలం మనకు ప్రయోజనాలను సమకూర్చదు. మహిళలో అత్యధికులు రక్తహీనతతో బాధపడుతున్నారు. 15 నుంచి 49 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న మహిళల్లో 57 శాతం మంది పాండురోగ పీడితులే. 15 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారిలో 59.1 శాతం మంది రక్త హీనతతో బాధపడుతుండడం మరింత ఆందోళనకరమైన విషయం. ఈ రెండు నిష్పత్తులు ఆరోగ్య సర్వే–4 అనంతరం బాగా పెరిగిపోయాయి. మరింత చేదు వార్త ఏమిటంటే 6 నుంచి 23 నెలల మధ్య వయస్సు ఉన్న బాలల్లో 11.3 శాతం మందికి సరైన పోషకాహారం అందడం లేదు. తత్ఫలితంగా ఐదేళ్ల వయస్సులోపు బాలల్లో 32.1 శాతం మంది వయస్సుకు తగ్గ బరువు కంటే తక్కువ బరువులో ఉన్నారు. 35.5 శాతం మంది ఎదుగుదల గిడసబారిపోయింది. శిశు మరణాల రేటు ప్రతీ 1000 మందికి 35.2గా ఉంది. ఐదేళ్ల వయస్సులోపు శిశు మరణాల రేటు ప్రతీ వేయి మందికి 41.9గా ఉంది. ఈ విషయంలో ప్రపంచ సగటు కంటే ఇది చాలా చాలా అధికం. ఈ రెండు సర్వేలలోని కొంత సమాచారం, కొన్ని అంశాలపై మరింత స్పష్టత నిచ్చే బదులు మరిన్ని ప్రశ్నలను లేవనెత్తుతోంది. 'మెరుగైన తాగునీటి వనరు' ఉన్న గృహాలలో 95.9 శాతం మంది నివశిస్తున్నారని సర్వేల సమాచారం వెల్లడించింది. 'మెరుగైన తాగునీటి వనరు' అంటే ఏమిటో ఒక పాదసూచిక ఇలా పేర్కొంది. 'పైప్ ద్వారా సరఫరా అవుతున్న మంచినీరు, పబ్లిక్ ట్యాప్ లేదా ఒక గొట్టపు బావి'. అదే నిర్వచనంలో 'రక్షిత తవ్విన బావి, రక్షిత నీటి ఊట, వర్షపు నీరు' అని కూడా ఉంది. దీన్ని బట్టి 95.9 శాతం అంకెకు చేరేందుకు సంవత్సరాల నాటి అరక్షిత నీటి వనరులను కూడా పరిగణనలోకి తీసుకున్నారనేది స్పష్టమయింది. 2024 సంవత్సరంలోగా ప్రతీ కుటుంబానికి ఒక ప్రత్యేక వాటర్ ట్యాప్ సమకూర్చడమనే లక్ష్యాన్ని మోదీ సర్కార్ నిర్దేశించుకున్నది కదా. ఆ లక్ష్యాన్ని సాధించినట్టు అంతిమంగా ప్రకటించే ప్రయత్నాలలో భాగంగానే ప్రస్తావిత గణాంకాలను వెల్లడించినట్టుగా అర్థం చేసుకోవచ్చు. పారిశుధ్యం విషయంలో కూడా మాటల, అంకెల గారడీ బాగా జరిగింది. ఉజ్వల యోజన గురించి చాలా గొప్పగా చెబుతున్నారు. అయితే కేవలం 58.6శాతం కుటుంబాలు మాత్రమే వంట పనులకు స్వచ్ఛ ఇంధనాన్ని ఉపయోగించుకుంటున్నాయి. ఈ గణాంకం ఎల్పీజీ లేదా పైప్డ్ గ్యాస్ కనెక్షన్లకు సంబంధించినదే గానీ వాస్తవంగా ఎన్ని ఎల్పీజీ సిలిండర్లను ఉపయోగించుకుంటున్నారన్న దాని గురించి ఏమీ చెప్పదు. వివిధ అంశాలకు సంబంధించిన ఈ వృద్ధిరేట్లు చాలా ఆకర్షణీయంగా ఉన్నాయి. అయితే అవి నిష్ప్రయోజనకర వృద్ధిరేట్లు. ఇది నిష్ఠుర సత్యం. ఎందుకంటే ఇంకా కోట్లాది ప్రజలు కటిక పేదరికంలో కునారిల్లుతున్నారు. మరొక ముఖ్యమైన సూచకాన్ని తీసుకుందాం. అది ఆహార వినియోగం. ఒక కుటుంబ ఆదాయంలో అధిక మొత్తాన్ని ఖర్చు పెట్టేది ఆహారాన్ని సమకూర్చుకోవడానికే కదా. మరి అత్యధిక మహిళలు రక్త హీనతతో బాధపడుతున్నారు. పోషకాహార లోపంతో చాలా మంది బాలల ఎదుగుదల గిడసబారిపోయింది. ఆహార కొరత పేదరికానికి ఒక నిర్ణయాత్మక సూచకం. అల్ప దేవతల బిడ్డలు అయిన ఆ పేద ప్రజల శ్రేయస్సును ప్రస్తుత ప్రభుత్వం మరచిపోయింది.

# కొత్త చట్టాల ఆవశ్యకత

ఇటీవల సుప్రీంకోర్టు 1860 నాటి దేశ ద్రోహం నేరమని చేసిన ఆనాటి చట్టాన్ని నిలుపు చేస్తూ స్టే విధించింది. ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు. అసలు ఇలాంటి చట్టాలను కాంగ్రెస్ హయాం లో రద్దు చేయలేదు. జనతా పార్టీ, జనతాదళ్ హయాం లోనూ రద్దు చేయలేదు. పట్టించుకోకపోతే, ప్రశ్నించకపోతే ఏదైనా సంస్కృతిగా, సంప్రదాయంగా కొనసాగుతూ వస్తుంది. అందుకు ఇదొక ఉదాహరణ. బ్రిటిష్ ప్రభుత్వం ఇలాంటి దేశద్రోహ చట్టం , రాజద్రోహ చట్టం ఎందుకు చేయాల్సి వచ్చింది? మొఘల్ చక్రవర్తి బహదూర్ షా నాయకత్వంలో దేశంలోని రాజులు, సైనికులు, దేశభక్తుల నాయకత్వంలో 1857 లో దేశ వ్యాప్తంగా తిరుగుబాట్లు జరిగాయి. వాటిని మొదటి స్వాతంత్ర పోరాటం అని పిలిచారు. అలాంటి దేశభక్తులను శిక్షించడానికి, ఉరిశిక్ష విధించడానికి, తుపాకులతో కాల్చి చంపడానికి ఈ చట్టం వచ్చింది. వేలాది దేశభక్తులను ఈ చట్టం కింద శిక్షించారు. అదే సమయంలో పోస్టల్ చట్టం వచ్చింది ఇంకా అనేక చట్టాలు చేసారు. 1950 జనవరి 26 నుండి మనం త్త రాజ్యాంగం అమలులోకి తెచ్చుకున్న తరువాత ఇవన్నీ రద్దయి పోవాలి. స్త్రీలకు సమాన హక్కులు, బీసీలకు ప్రాతినిధ్యం గురించి తన మాట చెల్లనందున రాజీనామా చేశాడు డా. బి ఆర్ అంబేద్కర్. ఆయన న్యాయశాఖ మంత్రిగా కొనసాగి ఉంటే పాత చట్టాల సమీక్ష కు ఒక కమిషన్ వేసి వుండేవారేమో! కొత్త రాజ్యాంగం రాసుకున్నాక పాత చట్టాలతో పని ఏముంది? 1950 జనవరి 26 వ తేదీ కన్నా ముందున్న అన్ని చట్టాలను రద్దు చేయాలి . అవసరమైతే ఆ పాత చట్టాలలోని ముఖ్యాంశాలు కొత్త చట్టం గా రూపొందించాలి . అంతేగాని 1950 కన్నా ముందున్న ఏది కూడా న్యాయస్థానాల్లో గాని ,చట్టసభల్లో గాని, ప్రభుత్వ ఉద్యోగ రంగంలో గాని , క్రిమినల్ ప్రొసీజర్ లో గాని , సివిల్ కోడ్ లో గాని ఉపయోగించకూడదు . అలా చట్టాలలో ఏవేవి అవసరవెూ క్రోడీకరించడానికి నిపుణులతో కమిషన్ వేయాలి. ఆ కమిషన్ కు సుప్రీం కోర్ట్ తో సమానమైన అధికారాలుండాలి. నేషనల్ బీసీ కమిషన్ ,ఎస్సీ కమిషన్, ఎస్టీ కమిషన్ ,మైనారిటీ కమిషన్ ,ఉమెన్ కమిషన్ చైర్మన్లను, సుప్రీం కోర్టు జడ్జిలతో పాటు చట్ట సమీక్షల కమిషన్ ను నిర్మించాలి. అలాగే మన దేశంలో మతాల ప్రాతిపదికన కాకుండా రాజ్యాంగ మౌలిక లక్ష్యాలననుసరించి కామన్ సివిల్ కోడ్ చాలా అవసరం . అయితే అంతకన్నా ముందు వెనకటి కోర్టు చట్టాలు , పోలీసు చట్టాలు , దేశద్రోహ చట్టాలు , పోస్టల్ టెలిఫోన్ చట్టాలు , రైల్వే చట్టాలు, రవాణా, భూ సేకరణ చట్టాలు, స్త్రీ పురుషులకు సమానంగా ఆస్తి వారసత్వ చట్టాలు , భూగర్భ గనుల చట్టాలు మొదలైనవి చాలా మేరకు మార్చ వలసి ఉన్నది. ఏ ప్రభుత్వం వచ్చినా 16 సంవత్సరాల పాటు ఉచిత గురుకుల విద్య తప్పనిసరి చేసే చట్టం ఉచిత వైద్యం తప్పనిసరి చేసే చట్టం కూడా అవసరం. భారతీయ కార్పొరేట్ చట్టాలను , బ్యాంకు చట్టాలను , షేర్ మార్కెట్ చట్టాలను , ఫ్యూచర్ ట్రేడ్ చట్టాలను సవరించడం అవసరం. వ్యక్తులు, కార్పోరేట్ సంస్థలు చేసే మోసాలకు, బ్యాంకులకు ఎగవేత మోసాలు , మ్యూచువల్ ఫండ్స్ చిట్ ఫండ్స్ వంటి వాటిని , అవి సాంక్షన్ చేసిన, అధికారులను, వాటిలో పెట్టుబడి పెట్టిన బ్యాంకు అధికారులను , ప్రజా ప్రతినిధులనుజీవితం అంతా నిషేధించడం , ఏ పేరిట ఉన్నా వారి ఆస్తులను మొత్తం జప్తు చేయడం , చనిపోయేదాకా ఉరిశిక్ష, యావజ్జీవ ఖైదు శిక్ష విధించడం అవసరం . అందుకు చట్టసభలు సవరణలు చేయడం అవసరం. కొందరు దైవ భక్తికి , దేశభక్తికి మత ప్రచారానికి తేడా లేకుండా మాట్లాడుతారు దైవభక్తే దేశభక్తి అని నమ్ముతుంటారు. వారి దైవ భక్తి ప్రచారం కూడా మత ప్రచారమే అని చాలా మందికి తెలియదు. దేశభక్తి అంటే దేశ ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుదల ఉపాధి ఉద్యోగ అవకాశాలు నైపుణ్యాలు పెరుగుదల. సహజ వనరులను ఉపయోగంలోకి తెస్తూ, మానవ వనరులను అభివృద్ధి పరచడం, సంపద పెంచడం, అందరూ సమానంగా ఎదగడానికి బాటలు వేసే కృషి చేయడం , పరస్పర సహకారం , పరోపకారంతో , ప్రేమ కరుణతో శాంతి యుత సహజీవనం. భిన్న అభిప్రాయాలను గౌరవించడమే దేశభక్తి. ప్రజల పట్ల భక్తే దేశభక్తి. దేశ రక్షణ అంటే కేవలం సరిహద్దు రక్షణ కాదు ప్రజల జీవితాలకు రక్షణ భద్రత. ఇవన్నీ కలిస్తే దేశభక్తి. కానీ మత ప్రచారం పరమత అసహనం మత విద్వేషం దేశభక్తి కావు. బీసీ ఎస్ సి ఎస్ టి లను వారి అభివృద్ధిని దామాషా ప్రాతినిధ్యాన్ని వ్యతిరేకించే , వివక్ష చూపే, కించపరిచే వారంతా దేశ ద్రోహులే. బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులకు వారి విధానాలకు పైసా ఖర్చు లేకుండా ఉచితంగా సమర్థిస్తూ ప్రచారం చేసే లక్షలాదిమంది విద్యావంతులు మేధావులు కార్యకర్తలు ప్రపంచంలో ఏ దేశంలో ఏ పార్టీకి లేరనుకుంటాను . చివరకు రష్యా చైనాలో కూడా ఇంత గొప్ప ప్రచార కార్యకర్తలు లేరు . జర్మనీలో హిట్లర్ గోబెల్స్ ప్రచారానికి వందల వేల రెట్లు ఉచితంగా నిమిష నిమిషం ప్రచారం చేసే లక్షలాదిమంది దొరకడం బిజెపి ఆర్ఎస్ఎస్ అదృష్టం అంత గొప్పగా దీర్ఘకాలిక దృష్టితో వారే తయారు చేసుకున్నారు. ఇది ఇతరులకు ఆదర్శం కావాలి. వీరిలో పదవ వంతు ఉన్నా ఆయా ఇతర పార్టీలు అవలీలగా గెలుస్తాయి. ఆర్థిక ప్రణాళిక, సామాజిక న్యాయం, మజారిటీ హిందువుల ( బీసీ ఎస్సీ) ప్రాతినిధ్యం, అభివృద్ధి వికాసం గురించిన ప్రాధాన్యత లేని బిజేపీ , కాంగ్రెస్ ప్రచారాల వల్ల ఓట్లు రావచ్చేమో గాని అధికారంలోకి వచ్చినా మైనారిటీ హిందువులకే( అగ్రకులాలకే) తప్ప మెజారిటీ హిందువులకు ఒరిగేదేమీ లేదు. బిజేపీ దశాబ్దాల ప్రభుత్వ సంస్థలను కారు చౌకగా తనవారికి అమ్మేస్తున్నది. వాటిని నష్టాల పాలు చేసింది కూడా మైనారిటీ హిందూ అధికారులే. టి ఆర్ ఎస్ ఏడేళ్ల పాలనలో ఐదు లక్షల దాకా అప్పులు చేసింది. అనగా ఏడేళ్ల పాలనలో మూడేళ్ల బడ్జెట్ తో సమానమైన అప్పులు చేసి 35 దాకా వడ్డీ అసలు కట్టాల్సిన దిస్థితికి తెచ్చింది. ఆ డబ్బంతా కాళేశ్వరం, మిషన్ భగీరథ మొదలైన వటికి ఇబ్బడి ముబ్బడి ఎస్టిమేషన్లు వేసి సొంత సంపద పెంచుకున్నారు. కొందరు విద్యావంతులు ఉచిత పథాకాల కోసమే అప్పులైనాయని దుష్ప్రచారం చేస్తున్నారు. కేంద్రం రోజు రోజుకు ప్రజా సేవారంగం నుండి తప్పుకుంటున్నది. ఈ దశలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను విమర్శించే వారిని రాజ ద్రోహం, దేశ ద్రోహం కేసులు పెడుతున్నారు. ఇలాంటి సంక్షోభ కాలం లో సుప్రీం కోర్టు అలాంటి చట్టం అమలును నిలుపు చేస్తూ, ఆ చట్టం కింద జైలులో ఉన్నవారిని బేల్ పై విడుదల చేయాలని చెప్పడం ప్రజాస్వామ్య హక్కుల పరి రక్షణలో ఒక చిన్న ఆశారేఖ. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలకు, 11, 12, 13, 14, 15, 16, 17, 18, 19 ఆర్టికల్స్ కు వ్యతిరేకంగా ఉండే పాత కొత్త చట్టాలన్నిటిని పైన చెప్పిన విధంగా కమిషన్ వేసి తొలగించడం అవసరం. రాజ్యాంగ లక్ష్యాలకనువుగా కెజి టు పీజీ ఉచిత గురుకుల విద్య, తప్పని సరి ఉచిత వైద్యం అందించడం ప్రాథమిక హక్కుల్లో, చట్టబద్ధ హక్కుల్లో చేర్చడం అవసరం అందుకు అడ్వకేట్లు న్యాయస్థానాల ద్వారా పోరాటం సాగించడం తక్షణ కర్తవ్యం.

**- బి ఎస్ రాములు.**
**సామాజిక తత్వవేత్త**
**బీసీ కమిషన్ మాజీ చైర్మన్**
**8331966987**

# బహుజనుల జీవితాలను నీచ స్థితికి దిగజార్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో ప్రజల అభిప్రాయం తెలుసుకునేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టింది. ప్రతి నెల ఉద్యోగస్తులకు, పెన్షనర్లకు ఒకటో తారీఖు రావాల్సిన జీతం, పెన్షన్ రోజుల కొద్దీ నిరీక్షించాల్సిన పరిస్థితి. కేంద్రం చెప్పిన సంస్కరణలు అమలు చేస్తేనే రాష్ట్ర ప్రభుత్వాలకు రుణాలు అందుతుండడంతో గత్యంతరం లేక విద్యుత్ సంస్కరణలు, మునిసిపల్ అర్బన్ డెవలప్మెంట్ సంస్కరణలు అమలు పరుస్తుంది. ఆత్మనిర్భర్ భారత్ పథకం కింద రుణాల కోసం ఈ నిబంధనలు తప్పనిసరిగా మారాయి. ఇన్నాళ్లు రైతులకు ఉచిత విద్యుత్ అందగా కేంద్ర సంస్కరణలతో మోటార్లకు మీటర్లు బిగించనున్నారు. దీంతో వ్యవసాయ విద్యుత్కు ఇక నుంచి రైతులకు బాదుడు కానుంది. పెట్రోలు, డీజిల్, రవాణా రేట్లు, వ్యవసాయ పెట్టుబడి రెట్టింపు అయ్యాయి, దిగుబడి, గిట్టుబాటు ధరలు తగ్గాయి. రైతులకు రావాల్సిన ఇన్పుట్ సబ్సిడీ, ప్రాంప్ట రి పేమెంట్ ఇన్సెంటివ్, క్రాప్ లాస్ లేక రైతాంగం నిండా మునిగింది. గత మూడు సంవత్సరాలుగా సూక్ష్మ బిందు సేద్యానికి ఒక్క రూపాయి కేటాయించలేదు, రైతు భరోసా కేంద్రాల ద్వారా వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు ఇస్తామని బూటకాపు హామీ ఇచ్చిన ప్రభుత్వం మూడేళ్లయినా ఒక్క పనిముట్టు ఇవ్వలేదు. ఇక ఇంటిపన్ను, చెత్తపన్ను, చార్జీల మోత, కరెంటు చార్జీల పెంపుతో పేద మధ్యతరగతి ప్రజలు అల్లాడుతున్నారు. నవరత్నాల లో బిసి, ఎస్సీ ఎస్టీలకు ఒక్క రత్నం కూడా లేదు. సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీల కోసం ఒక్క ప్రత్యేక పథకం అమల్లో లేదు, ఈ మూడేళ్ల కాలంలో ఎస్సీ కార్పొరేషన్ నుంచి ఒక్కరికి కూడా ఒక్క రూపాయి రుణం మంజూరు చేయలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి దశాబ్దాల నుండి సబ్ ప్లాన్ చట్టం రాకముందు నుంచే దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం గత ప్రభుత్వాల అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాయి. మన రాష్ట్రంలో 2019 నుండి ఇరవై కి పైగా ఎస్సీ ల సంక్షేమ పథకాలు రద్దు చేశారు. ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పేద ప్రజల గడపకు వెళ్లే ముందు రద్దు చేసిన ఎస్సీ పథకాలు పునరుద్ధరించిన తదుపరి మాత్రమే దళిత వాడలలలో గడప గడపకు కార్యక్రమం నిర్వహించాలని అలాగే రద్దు కాబడి పునరుద్ధరించవలసిన పథకాలు రద్దు చేసిన ఎస్సీ కార్పోరేషన్, మరియు ఎన్ఎస్ఎఫ్డిసి రుణాలు ను తక్షణమే పునరుద్ధరించాలి, సబ్ ప్లాన్ చట్టం ప్రకారం నిధులు తో ఎస్సీ ల ఆర్థిక పురోభివృద్ధి, ఇన్కం జనరేషన్ స్కీమ్ లు పునరుద్ధరించాలి. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకం పునరుద్ధరణ చేసి బిసి ఎస్సి ఎస్టీ మైనారిటీ పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పునరుద్ధరించాలి. బెస్ట్ ఎవైలబుల్ స్కూళ్లు పునరుద్ధరించి, బహుజన పిల్లలకు సి కేటగిరి మెడికల్ సీట్ల కేటాయింపులో రిజర్వేషన్లు అమలు పరచి అంబేద్కర్ ఓవర్ సీస్ విద్యా పథకం పునరుద్ధరించాల. బుక్ బ్యాంక్ స్కీమ్ పునరుద్ధరణ. పేదల ఇళ్ల స్థలాల కోసం ఎస్సీ అసైన్డ్ భూములు సేకరణ ఆపాలి, కులాంతర వివాహాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. దళిత బంధు పథకం ఇచ్చి, రాష్ట్ర పారిశ్రామిక విధానం లో బీసీ, ఎస్టీ, ఎస్సీ ల కు స్థలాల కేటాయింపు, విద్యుత్, నీరు చార్జీలులో రాయితీ ఉండాలి. శిథిలమైన హాస్టళ్లకు నాడు నేడు ద్వారా బాగుచేసి మౌలిక, ఆధునిక సౌకర్యాల కల్పించాలి. మూత పడిన ఏపీ స్టడీ సర్కిల్ స్థలాన్ని కాపాడి, బిసి స్టడీ సర్కిల్ తెరిచి మెస్ చార్జీలు పెంచి, బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. ఉన్నత విద్య అభివృద్ధిలో భాగంగా విశ్వవిద్యాలయాలను యుద్ధప్రాతిపదికన నియామకాలు చేపట్టి విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడానికి కృషి చేయాలి. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మూడేళ్ల కాలంలో ఏడు సార్లు విద్యుత్ చార్జీలను పెంచారు. వచ్చే ఆగస్టు నుంచి విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల పేరుతో మరో భారం ప్రజలపై మోపేందుకు సిద్ధమయ్యారు. పదే పదే కరెంటు చార్జీల బాదుడు ప్రజల నెత్తిపై గుదిబండగా మారింది. గత మూడేళ్ల కాలంలో రాష్ట్రంలో ఒక్క నూతన పరిశ్రమ కూడా రాలేదు. ఉన్న పరిశ్రమలకు కూడా పవర్ హాలిడే ప్రకటించడం ప్రభుత్వ అసమర్థతకు అద్దం పడుతోంది. ఏపీలో విద్యుత్ సంక్షోభానికి వైసీపీ ప్రభుత్వ విధానాలే కారణం. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే కుట్రకు తెర తీసినట్లున్నది. ఏపీ ప్రజలను ఇబ్బందులకు గురి చేసి, అదానీ కంపెనీకి మేలు చేకూర్చేలా జగన్మోహన్ రెడ్డి వ్యవహరించటం తగదు. ఇక మహిళల పై అత్యాచారాలు, వేధింపులు గత రెండు సంవత్సరాలలో ఇరవై శాతం పెరిగాయని వీరి గణాంకాలు తెలుపుతున్నాయి. మనుషుల్లో మార్పు రావాలి కానీ బలమైన చట్టాలు ఏమి చేయలేవు. ఏపీలో జగన్మోహన్ రెడ్డి చెబుతున్న అభివృద్ధి అంటే ప్రశ్నపత్రాల లీకేజీ, మహిళల పై అఘాయిత్యాలు, నిరుద్యోగం, పన్నుల మోత, కరెంటు చార్జీల మోతలు, విద్యుత్ కోతల వాతలేనా?. రాష్ట్ర అలాగే దేశ లౌకిక ప్రజాతంత్ర వ్యవస్థని దెబ్బతీసేట్టు వ్యవహరిస్తున్న బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య అనైక్యతను సృష్టిస్తూ, మతాల మధ్య ఆజ్యం పోస్తోంది. కేంద్ర ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రజలపై తన దాష్టికాన్ని చాటుతున్నది. స్టాక్ మార్కెట్లు, బ్యాంకింగ్, ప్రభుత్వ రంగ సంస్థలు, రవాణా సంస్థలు అన్నీ దివాలా తీస్తున్నాయి. వేలాది సంవత్సరాలుగా అంటరాని వారిగా బానిస బతుకు బతికిన దళితులు ఈ మధ్యనే మహా మనిషి డా అంబేద్కర్ మూలాన పైకి వస్తున్నారు చదువుకుంటున్నారు , పిడికెడు అన్నం తింటున్నారు , కానీ ఆ పిడికెడు అన్నం కూడా తినొద్దని బానిస బతుకులే ఇంకా బతకాలని ఆరెస్సెస్ దాని అనుబంధ సంస్థల క్రూరమైన ఆలోచన. బీజేపీని రాజకీయశక్తి గా నిలపడం దానికి ఏ పనికైనా తెగించడం మతాల పేరిట జనాలను రెచ్చగొట్టడం , అల్లర్లు సృష్టించడం ఆరెస్సెస్ వర్కర్స్ పని , ఒకసారి గెలిచినా తర్వాత లోక్ సభ , రాజ్య సభ లో మెజారిటీ వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని మార్చడం అసలైన పని . విశ్వ హిందూ పరిషత్ మత మార్పిడులు జరగకుండా చూడడం మరి ముఖ్యంగా దళితులు క్రైస్తవ మతంలోకి ఇస్లాంలోకి వెళ్లకుండా చూడడం తద్వారా హిందూ మతం లో ఉంచి అంటరాని వారిగా కొనసాగించి వాళ్ళ బతుకుల్ని విరగొట్టడం ఏక్తా భారత్ పేరుతో చర్చీల మీద మసీదుల మీద దాడులు జరిపించడం మతం మారిన వారిని తిరిగి హిందూ మతం లోకి రప్పించడం. బజ్ రంగ్ దళ్ –హిందూ పండుగలు జరిపించడం ఆపై బిసి యువకులను తమ వైపు తిప్పుకోవడము రామ నవమి , హనుమాన్ జయంతి , గణపతి ఉత్సవాల పేరిట అల్లర్లు చేయడం , ప్రేమ జంటలను భయపెట్టడం తద్వారా ఇంటర్ క్యాస్ట్ మ్యారేజెస్ జరగకుండా చూడడం . చరిత్రకు వక్రభాష్యం తెలుపుతూ పుక్కిట పురాణాలు , అశాస్త్రీయ భావజాలాన్ని, హరికథలను సంస్కృతి వారసత్వ సంపద పేరుతో పిల్లలకు విష బీజాలు వేయడం జరుగుతుంది. విద్యార్థి దశ నుంచే తమ భావజాలాని వారిపై రుద్దడం , కాలేజీలలో యూనివర్సిటీలలో తమ వ్యక్తులను తయారు చేసుకోవడం విశ్వవిద్యాలయాలలో విద్యార్థుల ఐక్యతను దెబ్బతీసి, నిత్యం రావణ కాష్టం రగిలించడం జరుగుతున్నది. అఖిల భారత అధివక్త పరిషత్ ఏర్పాటు చేసి ఆధిపత్య వర్ణ వాళ్ళు దళితుల మీద చేసే అరాచకాల మీద ఏమైనా కేసులు పడితే వాటిని కొట్టేయంచేలా చెయ్యడం , హైందవ మతం మీద ఎవరన్నా ఏమన్నా అన్న , దూషించిన వారిపై కేసులు పెట్టడం . అసమానతలకు పెద్దపీట వేసే మనుధర్మాన్ని బోధించడం వీరు చేస్తున్న పెద్ద ఘనకార్యం. బాబా అంబెద్కర్ పై కపట ప్రేమ, ఓట్ల కోసం అంబేద్కర్ గారి విగ్రహానికి వంగి వంగి నమస్కరిస్తారు కానీ లోపల కోపంతో రగిలి పోతూ ఉంటారు. ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుంటే, రిజర్వేషన్లు తీసివేసి ప్రైవేటీకరణకు పెద్దపీట వేసి బహుజనుల జీవితాల్ని ఛిద్రం చేస్తుంటే అదే పార్టీతో అంటకాగి తిరగడానికి తెలుగుదేశం, జనసేన ఉబలాటపడుతున్నారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వ బాదుడు పై నిరసనలు చేయడం తప్ప కేంద్ర బాదుడు పై నోరు విప్పని బాబుని, పీకే ఏమనాలి ? ప్రజలు ఒక్కటి మాత్రం గుర్తుంచుకోవాలి ఏ పార్టీకి వోట్ వేసిన ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు కానీ మతతత్వ పార్టీ కి వోట్ వేస్తే మాత్రం ప్రజలు తమ చేయి తావే నరుకున్నటు. మీ జీవితాలు మీ చేతుల్లో ఉన్నాయని గుర్తుంచుకోండి. రాబోయే రోజుల్లో మనువాద పార్టీలకు బుద్ధి చెబుదాం మన ఓటు శక్తి ఏమిటో నిరూపిద్దాం భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం.

**డా.యం. సురేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సైన్సు వేదిక.**

# "సంక్షేమ సూర్యుడు" ఎమ్మెల్యే డా. గోపిరెడ్డి

## దేవుని దయ.... ప్రజల దీవెనలతో.... మళ్లీ మరే రావాలి"

## ఎస్సీ , ఎస్టీ ,బిసి, ముస్లిం మైనార్టీలకు కొండంత అండ

## ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట.మే 14 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట నియోజకవర్గ ప్రజలారా ఆలోచనచేయండి – ఆదరించండి – జగనన్నప్రభుత్వాన్ని ఆశీర్వదించండి !

నిరుపేదలబతుకుల్లో వెలుగు రేఖలు నింపడానికి సంక్షేమ సూరీడై " గడపగడపకు మన ప్రభుత్వం "కార్యక్రమంతో మీ ముంగిటకు వస్తున్న– పల్నాటి సూరీడు –మన శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి !పేద ప్రజల జీవితాల్లో వెలుగు రేఖలు నింపడానికి నరసరావుపేట నియోజకవర్గం లోని మారుమూల గ్రామం లో ఉదయించిన వెలుగురేఖ– శ్రీ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . దశాబ్దాల కాలం పాటు మరుగునపడిన పల్నాటి వాసుల జిల్లా ఆకాంక్షను నేతలందరికీ నమన్వయంతో జగనన్నను మెప్పించి ఒప్పించి పల్నాటి జిల్లా కేంద్రంగా నరసరావుపేట ను ప్రకటింప చేసి ,నియోజకవర్గ ప్రజల జీవితాల్లో నవరత్నాల పథకాలతో సంక్షేమ వెలుగులు నింపి ,మొట్టమొదటి పలనాడు జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి జగనన్న తో నరసరావుపేట పై అభివృద్ధి ప్రణాళికల వరాల జల్లు కురిపించి సంక్షేమం –అభివృద్ధి రెండింటిని నమన్వయం చేసుకుంటూ , ప్రతిరోజు కనీసం 10 గంటలు తన కార్యాలయంలో పేద ప్రజల సమస్యలు వింటూ వాటి పరిష్కారం నిమిత్తం ఎటువంటి భేషజాలకు పోకుండా ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ప్రతి చిన్న గుమస్తాకు సైతం ఫోను చేసి ఆ సమస్యలను పరిష్కారం చేస్తూ పేద బడుగు వర్గాల నేతగా పేరొందిన మనసున్న మారాజు– మన ప్రియతమ నేత గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నేడు "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం ద్వారా మీ గడప ముంగిటకు లి–పలనాటి సూరీడైలి– వస్తున్న మనప్రియతమ నేత గోపిరెడ్డిశ్రీనివాసరెడ్డి ని ఆదరించండి –జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి. రెండుసార్లు నరసరావుపేట ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో ప్రజల ఆశీస్సులతో గెలుపొందిన గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి నరసరావుపేట నియోజకవర్గం అండగా ఉంటారని ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ అండగా ఉంటూ కార్యకర్త కార్యకర్త స్థాయి నుండి నాయకులు స్థాయి వరకు అండగా ఉంటూ అందరిలో ఒక్కడిగా మనసున్న మంచి నాయకుడు పేరు తెచ్చుకున్న గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయని, గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎక్కడ సమస్య ఉంటే అక్కడే వెంటనే పరిష్కరిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న నాయకుడు డాక్టర్ గోపిరెడ్డి. గ్రామాలలోనూ, వార్డు లోనూ పర్యటిస్తూ జగనన్న నవరత్నాల సంక్షేమ పథకాలను ప్రజలకు అందిసస్తూ, కుల ,మమత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తూ మనలో ఒకడిగా ఉంటూ సమస్య ఉంటే తక్షణమే పరిష్కరిస్తూ, ప్రజలకు వెన్నంటి ఉంటున్న నాయకుడు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. రానున్న 2024 ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో నరసరావుపేట శాసనసభ్యులుగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గెలవాలని జిల్లాలోని అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని కోరుకుంటున్న నరసరావుపేట నియోజకవర్గ ప్రజలు.

## ప్రతి ఒక్కరూ భాగస్వాములై మీ పరిసర ప్రాంతాల ను శుభ్రంగా ఉంచుకోవాలి

### నరసరావు పేట కమిషనర్ రామచంద్రారెడ్డి



నరసరావుపేట.మే 14.(ప్రజాపాలన ప్రతినిధి): ప్రతి ఒక్కడు భాగస్వాములై మీ పరిసర ప్రాంతాల ను శుభ్రంగా ఉంచుకోవాలని మునిసిపల్ సిబ్బంది సహకరించాలని నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి అన్నారు.నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలోని అన్ని వార్డుల్లో నందు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు .శనివారం నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలో రాబోయే వర్షాకాలం ముందస్తు చర్యల్లో భాగంగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని అని బోర్డు నందు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ కె. రామచంద్రారెడ్డి ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ పారిశుద్ధ్య కార్మికుల తోపాటు అదనంగా 30 మందిని ఈ కార్యక్రమం నిర్వహించడానికి ఏర్పాటు చేయడం జరిగినది, స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నెలపాటు పట్టణంలోని అన్ని వార్డు నందు నిర్వహించడం జరుగును అందులో భాగంగా శనివారం 24 వ వార్డు ప్రశాంతినగర్, బాలయ్య నగర్, రామిరెడ్డి పేట ప్రాంతాల నందు మరియు 26 వ వార్డు రాజీవ్ గృహ కల్పన ప్రాంతాల నందు నిర్వహించడం జరిగినది, ఈ స్పెషల్ డ్రైవ్ లో కాల్వల నందు పూర్తిస్థాయిలో షీల్డ్ తీయడం ఆ వెంటనే ట్రాక్టర్ల ద్వారా షీల్డ్ లిఫ్ట్ చేయడం జరుగుతుంది. కమిషనర్ ఈ కార్యక్రమం కొరకు అదనంగా తెచ్చినటువంటి 30 మంది కార్మికులను ప్రోత్సహిస్తూ మాట్లాడుతూ ఎవరైతే బాగా పని చేస్తారో వారిని గుర్తించి భవిష్యత్తులో ప్రభుత్వం వారు అవకాశం కల్పించినప్పుడు పురపాలక సంఘం నందు వారిని %ఽూాజూూ% (అవుట్సోర్సింగ్) క్రింద తీసుకోవడం జరుగును అని తెలియజేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మరియు వార్డు ఇన్చార్జిలను ఉద్దేశిస్తూ కమిషనర్ మాట్లాడుతూ తూ ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మీ పరిసర ప్రాంతాలు నందు పూర్తిస్థాయిలో కాల్వల షీల్డ్ తీయించే విధంగా చూసుకోవాలని ఎవరైతే శానిటేషన్ సిబ్బంది అలసత్వం వ్యవహరిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగును అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయవలసిందిగా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ ఇన్స్పెక్టర్ రామకోటయ్య , ఇన్చార్జి శానిటేషన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ఆదేశించడం జరిగినది. పట్టణ ప్రజలు అందరూ సదరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మా పారిశుద్ధ్య కార్మికులు వచ్చినప్పుడు మీ ఇళ్ల దగ్గర కాల్వల మీద ఏవైనా మీ వస్తువులు అడ్డంగా ఉన్నట్లయితే వాటిని స్వచ్ఛందంగా తీసుకుంటూ పురపాలక సంఘం వారికి సహకరించ వలసినదిగా తెలియజేశారు.

# బీసీలకు రాజకీయ పార్టీ నిర్మాణం అవసరం



నరసరావుపేట.మే 14. (ప్రజాపాలన ప్రతినిధి): బీసీలకు రాజకీయ పార్టీ నిర్మాణం అవసరమని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు అన్నారు. %ూ్రా% బీసీ సంక్షేమ సంఘం లిబీసీ కులాల ఆత్మీయ సదస్సు లోలిరాష్ట్ర అధికార ప్రతినిధి గా బాదుగున్నల శ్రీనులిలిని నియమించిన రాష్ట్ర అధ్యక్షులు లికేశన శంకర్ రావు . శనివారం రామిరెడ్డి పేట లోని వాసవి కాలేజీ ఎదురుగా ఉన్న రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం లో నందు ఉదయం 11 గంటలకు జరిగిన బీసీ కులాల సదస్సుకు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లికేశన శంకర్ రావు, రాష్ట్ర యువజన అధ్యక్షులు లికుమ్మర క్రాంతి కుమార్లి ,మరియు రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు ముప్పన వెంకటేశ్వర్లు గుంటూరు జిల్లా అధ్యక్షులు అనువోలు ఏడుకొండలు పాల్గొన్నారు, ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్ రావు మాట్లాడుతూ.. బీసీ సామాజికవర్గాల ఓట్లతో గద్దెనెక్కి అధికారంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు వారి వారి సామాజిక వర్గానికి మాత్రమే వందల సంఖ్యలో పదవులు అనుభవిస్తున్నారని బీసీలకు నామమాత్రపు పదవులు మాత్రమే ఇస్తున్నారని వాటికి కూడా తగిన ప్రాధాన్యత లేక బీసీలను అవమాన పరుస్తున్నారు అని ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో బీసీలకు ఒక రాజకీయ పార్టీ నిర్మాణం అవసరమని ఆ దిశగా బిసి సంక్షేమ సంఘం అడుగులు వేస్తుందని, బీసీ కులాల జనగణన పై కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనం వేస్తుందో బహిరంగంగా ప్రకటించాలని, లేనిపక్షంలో 2024లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు బీసీలు తగిన బుద్ధి చెబుతారని కొనియాడారు. ఈ సందర్భంగా :ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా అనేక బీసీ సమస్యలపై పోరాడుతూ బిసి ఉద్యమాల్లో పాల్గొంటున్న లిబాదుగున్నల శ్రీను ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగాలి నియమిస్తూ అపాయింట్మెంట్ ఆర్డర్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొల్లిపర బాలాజీ, నర్సరావుపేట మండల అధ్యక్షులు నాగారపు గురు ఆంజనేయులు, రొంపిచర్ల మండలం అధ్యక్షులు గాలి సాంబశివరావు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సరికొండ తిమ్మరాజు, మరియు వడ్డెర సంఘం నాయకులు వేముల శివ, చల్లా శ్రీనివాసరావు, వల్లెపు లక్ష్మయ్య, నరసింహారావు, ముదిరాజ్ సంఘం నాయకులు %జువీ% స్వామి, సంచార జాతుల అభివృద్ధి సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు అన్నపురెడ్డి మంగయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీనివాస చారి, కృష్ణ బలిజ సంఘం అధ్యక్షులు అన్నం మస్తాన్ రావు, శాలివాహన సంఘం నాయకులు టి అంజయ్య, గౌడ సంఘం నాయకులు రామకృష్ణ, రజక సంఘం నాయకులు బోసు బాబు, శ్రీనివాసరావు, శివ మరియు తదితర బీసీ కుల సంఘం నాయకులు పాల్గొన్నారు అనంతరం వృద్ధాశ్రమం లో ఉన్న వృద్ధులకు పళ్ళు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## ఆక్రమణల తొలగింపును పరిశీలించిన కలెక్టర్



భీమవరం, మే 14 (ప్రజాపాలన ప్రతినిధి) : శనివారం భీమవరం పట్టణంలో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి విస్తృతంగా పర్యటించారు. స్థానిక జువ్వలపాలెంరోడ్ , అంబేద్కర్ జంక్షన్, మావుళ్ళమ్మ టెంపుల్ రోడ్లలో జరుగుతున్న ఆక్రమణల తొలగింపును పరిశీలించారు. హాకర్స్ జోనుకు సంబంధిచి వీరమ్మపార్క్ తదితర స్థలాలను పరిశిలించి టౌన్ ప్లానింగ్ అధికారులకు పలు సూచనలు జారీచేసారు. స్థానిక ఆదర్శనగర్ పార్కును పరిశిలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఆక్రమణలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో చిరు వ్యాపారులు ఒకచోట పెట్టుకొని వ్యాపారం చేసుకునే విధంగా ఆప్రాంతాన్ని సిద్ధం చేయాలని సూచించారు. పార్కును అభివృద్ధిచేసి సుందరంగా తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం 35వ వార్డు సచివాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. సచివాలయ ఇబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సంక్షేమ పథకాల క్యాలెండర్, గడువులోగా ప్రజా సమస్యల పరిష్కార నివేదిక తదితర వాటిని కలెక్టర్ పరిశీలించారు. వార్డులో ఏ సమస్య వచ్చినా సిబ్బంది ముదుండి తక్షణమే పరిష్కరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమీషనర్ సబ్బి శివరామకృష్ణ, మునిసిపల్ ఇంజనీర్ శ్రీకాంత్, డిప్యూటీ ఇంజనీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా లో నాటుసారా స్థావరాలపై పోలీసుల దాడులు



పల్నాడు జిల్లా .మే 13.(ప్రజాపాలన ప్రతినిధి):పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా లినాటుసారా స్థావరాలపై దాడులులి నిర్వహించిన పోలీస్ అధికారులు సిబ్బంది. నూతన పల్నాడు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నాటినుండి నాటుసారా తయారీ మరియు సరఫరా వంటి చట్టవ్యతిరేక కార్యక్రమాల కట్టడిపై దృష్టిసారించి ఎస్పీ రవి శంకర్ రెడ్డి.ఎస్పీ ఆధ్వర్యంలో నాటుసారా మహమ్మారి నిర్మూలనే లక్ష్యంగా దాడులు నిర్వహిస్తూ,అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతున్న పల్నాడు జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది. శుక్రవారం నాగార్జున సాగర్ %జూం% పరిధిలోని హస్నాబాద్ తండా,అచ్చంపేట %జూం% పరిధిలోని సంద్ర తండా,బండ్లమోటు %జూం% పరిధిలోని మన్నేపల్లి తండా,ఈపూరు %జూం% పరిధిలోని చేజేర్ల తండా మరియు క్రోసూరు %ూం% పరిధిలోని హస్నాబాద్ కొండల్లోని ప్రదేశాలలోని నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించి 3000 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి,50 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిల్లోని మారుమూల గ్రామాలు,కృష్ణా నది పరివాహన ప్రాంతాల్లో మరియు అటవీ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించి,క్షేత్రస్థాయిలో నాటుసారా స్థావరాలను కనిపెట్టి,వాటిని ధ్వంసం చేస్తున్న పోలీస్ అధికారులను మరియు సిబ్బంది ని ఎస్పీ రవి శంకర్ రెడ్డి అభినందించినారు. నాటుసారా తయారు చేయడం,సరఫరా చేయడం,అమ్మడం మరియు తయారు చేసేందుకు సహకరించడం వంటి చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని,వారిపై పీడి చట్టం కూడా ప్రయోగిస్తామని ఎస్పీ హెచ్చరించినారు.

## ప్రారంభోత్సవానికి నోచుకోని మైనార్టీ బాలికల వసతి గృహం



నరసరావుపేట.మే 14.(ప్రజాపాలన ప్రతినిధి) :పల్నాడు జిల్లా కేంద్రం, నరసరావుపేట మండలం మూలకలూరు వద్ద నిర్మాణం పూర్తి చేసుకొని,,నాలుగు సంవత్సరలు అవుతున్న, ప్రారంభనికి నోచుకోని, మైనారిటీ బాలబాలికల, వసతి గృహం,, అందుకు నిరసన గా ఎం ఐ ఎం పార్టీ మస్తాన్ వలి అర్ధనగ్నం గా నిరసన తెలిపారు,. శనివారం ఎంఐఎం నాయకులు మస్తాన్వలి మైనార్టీ బాలికల వసతి గృహం వద్ద నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా, ఎం. ఐ ఎం పార్టీ నాయకులు మస్తాన్ వలి మాట్లాడుతూ,,గత నాలుగు సంవత్సరాల, క్రితం నిర్మాణం పూర్తి చేసుకొని, అని వసతులు వున్నా నేటి వరకు ఎందుకు ప్రారంభించటానికి నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావట్లేదు అని ఆవేదన వ్యక్తపరుస్తూ అర్ధనగ్న నిరసన తెలుపుతున్నాను అని తెలిపారు %ంవ ర్ ఎష శీష%, విద్యార్థులకుకోసం హాస్టల్ వున్నాయి మైనారిటీ ల కోసం ఏర్పాటు చేసిన హాస్టల్ ఎందుకు ప్రారంభంచకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు, నరసరావుపేట అసంబ్లీ పరిధిలో, సుమారు,30, వేల పై చిలుక, ముస్లిం ఓటర్స్ వున్నారు ఆ వర్గం వారి, విద్యార్థుల కోసం ఏకైక హాస్టల్ వుంది అనుకోవటానికి లేకపోవడం అంటే ఎంత దారుణం అనివున్నా అల్లుడు నోట్లు శని అనే సామెత ల వారి పరిస్థితి వుంది,, ఎన్నోసార్లు ప్రభుత్వ, అధికారులకు విన్నతి పత్రం ఇచ్చిన స్థానిక, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని కలసి వినతిపత్రం ఇచ్చిన ప్రయోజనం లేకుండా పోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు,, ఎక్కడో ఏదైనా సంఘటన జరిగితే మన నరసరావుపేట లో ఆందోళన చేసే మన ముస్లిం సహోదరులు ఇక్కడ మన పిల్లల కోసం అని వసుతులతో నిర్మాణం పూర్తి చేసుకొని, ఇబ్బంది లేక అసంపూర్తిగా వున్నా బాలబాలికల, హాస్టల్ ప్రారంభించే విధంగా ఎందుకు పోరాటం చేయటం లేదో, నాకు అర్థం కావట్లేదు అలాగే అధికార పార్టీ లో వున్న మైనారిటీ నాయకులు, ఎందుకు,హాస్టల్ విషయం లో చొరవ చూపటం లేదు,, ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావట్లేదు అందుకే ఈ నిరసన కార్యక్రమం,, ఈ విద్య సంవత్సరం అని, హాస్టల్ ఇబ్బంది ని నియమించి విద్యార్థుల హాస్టల్ సౌకర్యం కల్పించాలని లేనిపక్షం రాబోయే రోజులలో మరింత మందిని కలుపుకొని పోరాటం ఉర్ధుతం చేస్తాం అని హాస్టల్ ప్రారంభించే వరకు వివిధ రూపాలలో ప్రభుత్వనికి నిరసన ల ద్వారా, ఉద్యమం చేస్తాం అని తెలిపారు.

## ఆరాధన మహోత్సవంలో కరణం వెంకటేష్ ప్రత్యేక పూజలు



చీరాల, మే 14, ప్రజాపాలన : చీరాల మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు నందు, శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం సందర్భంగా, జరుగుతున్న అన్నదానకార్యక్రమానికి, చీరాల నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు హాజరై, స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్‌బాబుకు ఘన స్వాగతం పలికారు. ఆలయప్రతినిధులు మర్యాదపూర్వకంగా వెంకటేష్‌ను సన్మానించారు.కార్యక్రమంలో కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్‌కుమార్ తదితర మున్సిప ల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డుఇంచార్జ్ లు,నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నందిగామ డివిజన్ వీఆర్వోల సంఘ అధ్యక్షులుగా కన్నెగంటి లీలాప్రసాద్ ఎన్నిక



నందిగామ మే 14 ప్రజా పాలన ప్రతినిధి: నందిగామ డివిజన్ కి వీఆర్వోల సంఘ అధ్యక్షులుగా స్థానిక వి ఆర్ఓలు కన్నెగంటి లీలా ప్రసాద్ ను ఎన్నుకున్నారు ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖరావు.కోశాధికారిగా ప రమేష్ లనుఎన్నుకోవటంజరిగింది. ఈకార్యక్ర మం లో జిల్లా ఉపాధ్యక్షురాలు సుదశ్రీ జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి ఏలూరు రాంబాబు , జగ్గయ్యపేట మండల కార్యదర్శి లచ్చ, జానీ, ఆషాబీ శివరామకృష్ణ తదిత ర్లు పాల్గొన్నారు.

# బాల బాలికలలో సృజనాత్మకతను పెంచుదాం

## సాంఘిక సంక్షేమ శాఖా మాత్యులు మేరుగ నాగార్జున



గుంటూరు.మే 14.(ప్రజాపాలన ప్రతినిధి) :ఆంధ్రప్రదేశ్ లోని లక్షలాది బాలబాలికలలో సృజనాత్మకతను, ప్రశ్నించే లక్షణాన్ని పెంపొందించడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఐక్యంగా కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు మేరుగ నాగార్జున పేర్కొన్నారు. అమరావతి ఒలంపియాడ్ పౌండేషన్ అవార్డుల ప్రధానోత్సవానికి డాక్టర్ మేరుగ నాగార్జున ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈనెల 14వ తేదీ శనివారం గుంటూరులోని మద్య విమోచన ప్రచార కమిటీ కార్యాలయంలో జరిగిన సభకు మద్య విమోచన ప్రచార కమిటీ రాష్ట్ర చైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు డా"మేరుగ నాగార్జున ప్రసంగిస్తూ నాడు-నేడు కార్యక్రమాల ద్వారా విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు సంభవిస్తున్నాయని అన్నారు. అమరావతి ఒలంపియాడ్ పౌండేషన్ డైరెక్టర్ డి.లక్ష్మణరావు ప్రత్యేక కృషి జరిపి పిల్లల లో దాగి ఉన్న మేధాశక్తిని వెలికితీయడానికి లెక్కలు,డ్రాయింగ్,చేతిరాత లల్లో ఐదువేల మందికి పరీక్షలు నిర్వహించడం గొప్ప కార్యక్రమంగా అభివర్ణించారు. శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ తల్లిదండ్రులు పిల్లలపై మానసిక ఒత్తిడి చేయవద్దని, పిల్లల అభిరుచులు, వారి శక్తి సామర్థ్యాలను గుర్తించి పిల్లల ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఏపీ మద్య విమోచన ప్రచార కమిటీ రాష్ట్ర చైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ పిల్లలు బహుముఖ కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చెందాలని, ఆటలు, సంగీతం డ్రాయింగ్ తదితర విభిన్నమైన కార్యక్రమాలను ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులు బట్టి పట్టడం మాని పాఠ్యాంశాలను అవగాహన చేసుకుని క్షుణంగా లోతుగా అధ్యయనం చేయాలని కోరారు. పని సంస్కృతిని గౌరవించాలని, జ్ఞాన సముపార్జనే లక్ష్యంగా కృషి చేయాలని హితవు పలికారు. నాలుగు రాష్ట్రాల్ల లోని 50 విద్యాసంస్థలలో ఐదు వేల మందికి పరీక్షలు నిర్వహించారు. వారిలో అవార్డులు పొందిన 40 మంది బాలబాలికలను డాక్టర్ మెరుగు నాగార్జున గారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ రెసిడెన్సియల్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ దేవరపల్లి పేరిరెడ్డి, దీక్షిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు కృష్ణ, జన చైతన్య వేదిక జిల్లా కార్యదర్శి తుళ్లూరి సూరిబాబు, పిడుగురాళ్ల స్కాలర్స్ విద్యాసంస్థల అధినేత జి.శ్రీనివాస్ రెడ్డి, సెయింట్ ఆంటోనీ విద్యాసంస్థల డైరెక్టర్ ప్రభావతి, షేక్ ఫరీద్ లతో పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు మీరయ్య మాదిగ



పల్నాడు జిల్లా. నరసరావుపేట.మే 14.(ప్రజాపాలన ప్రతినిధి) : నూతనంగా ఏర్పాటు అయిన పల్నాడు జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరగా పరిష్కరించాలని పల్నాడు జిల్లా ఎస్ పి రవి శంకర్ రెడ్డి ఐపీఎస్ ను గుంటూరు జిల్లా, పల్నాడు జిల్లా అధ్యక్షులు చింతిరాల మీ రయ్య మాదిగ కోరారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పల్నాడు ఎస్పీని కలిసి అట్రాసిటి కేసులను త్వరగా పరిశీలించి వారికి న్యాయం చేసే విధంగా గా చూడాలని కోరారు. ఈ సందర్భంగా మీరయ్య మాదిగ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల పై దాడులు జరుగుతున్నాయని దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి దళితులకు న్యాయం చేయాలని ఎస్పీని కోరినట్లు తెలిపారు. చాలా కాలంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెండింగ్ లో ఉన్నాయని ఎస్పీ కి తెలిపామని వారు సానుకూలంగా పరిష్కరిస్తామని తెలిపారని మీరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో లో ఎమ్మార్పీఎస్ నాయకులు మోదుగుల ప్రేమ్ కుమార్, నందిగం ప్రసంగి, గర్నెపూడి నరేంద్ర ,పేతురు, పెనమలూరు నాగేంద్రబాబు, ఆంజనేయులు, మహిళా నాయకురాలు బండారు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల డ్రామాలను ప్రజలు నమ్మరు: ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం, మే 14 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న తమ ప్రభుత్వంపై మాట్లాడే నైతికహక్కు ప్రతిపక్షాలకు లేదని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. స్థానిక 39 వ వార్డులోని దుర్గాపురంలో రూ. 40 లక్షలతో నిర్మించే సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం అదే వార్డులో రూ. 40 లక్షలతో మురుగుకాలువ గట్టుమీద, అర్బన్ హెల్త్ సెంటరువద్ద డ్రైనేజీ నిర్మాణానికి, రూ. 34 లక్షలతో నిర్మించే ఎస్సీకాలనీ సర్వీసురోడ్డుకు అప్రోచ్ సిసి రోడ్డుకు, రూ 26 లక్షల 50 వేలతో నిర్మించే ఎస్సీకాలనీ సర్వీసురోడ్డుకు అప్రోచ్ సిసి రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. రూ.1కోటి 5 లక్షలతో మనబడి నాడు-నేడు పథకం పేజ్-2 పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణంలోని 35 వ వార్డులో రూ 12 లక్షల 80 వేలతో నిర్మించే గణపతినగర్ సిసి రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాడు, నేడు కూడా తన హయాంలోనే నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందేవిధంగా అభివృద్ధి పనులు చేశామని, చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక తమ మనుగడను కాపాడుకోవడానికి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఆందోళన చేస్తున్నారని విమర్శించారు. 2014 నుండి 2019 వరకు అధికారంలో ఉన్న పాలకులు తాడేరు వంతెనను ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో తాను గెలిచిన తర్వాత తాడేరు వంతెన శిథిలావస్థకు చేరుకుందని గుర్తించి వెంటనే వంతెన నిర్మాణానికి రూ కోటి 90 లక్షల నిధులను విడుదల చేయడం జరిగిందని, నాలుగు సార్లు టెండర్లు పిలవడం జరిగిందని అన్నారు, అయితే కరోనా ప్రభావంతో కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని తెలిపారు. అయినప్పటికీ మరోసారి టెండర్ పిలిచామని త్వరలోనే టెండర్ ప్రక్రియ జరిగి పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఐదేళ్ల పాలనలో తాడేరు వంతెన శిథిలావస్థకు చేరుకుందని గుర్తించలేని పాలకులు నేడు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వంతెనవద్ద ఆందోళన చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ప్రజలు మరోసారి బుద్ధి చెబుతారని ఆ భయంతోనే తమ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు తమ ప్రభుత్వంచేస్తున్న అభివృద్ధిని, సంక్షేమంను కళ్ళతో చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయనరసింహ రాజు, మున్సిపల్ డిఈ తోట నారాయణరావు, ఏఈ శ్రీనివాస్, పార్టీ నాయకులు కొల్లి ప్రసాద్, కోయ శ్రీరామమూర్తి, డెక్కల మల్లేశ్వరరావు, దా కారపు అప్పారావు, పిల్లి ముసలయ్య, అంబటి మాధవి, యేసు, వరలక్ష్మి, ఏఎస్ రాజు, తోట భోగయ్య, చిగురుపాటి సందీప్ , కొప్పర్తి వీర రాఘవులు, పేరిచర్ల సత్యనారాయణ రాజు, నల్లం రాంబాబు, నందమూరి ఆంజనేయులు, జంగం మాణిక్యాలరావు, ముద్దల కరుణకుమార్, నూకల సతీష్, చేల్లబోయిన బుజ్జి, కాస్మో పద్మరాజు, జవ్వాది సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురామ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



భీమవరం, మే 14 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం పార్లమెంట్ సభ్యులు కనుమూరు రఘు రామకృష్ణంరాజు పుట్టినరోజు పురస్కరించుకొని శనివారం పట్టణంలోని లెప్రసి కాలనీలో ఎంపీ రఘురామకృష్ణంరాజు ఆర్థిక సహకారంతో సుమారు 300 మంది వృద్ధులకు, పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి ఎంపీ రఘురామ కృష్ణంరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రామరాజు, పాస్టర్ శ్రీనివాస్, పాస్టర్ రమేష్, వీరరాజు, సత్యనారాయణ మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా నాట్య మండలి మే 19వ తేదీన పాటల పోటీలలో పాల్గొనండి



మచిలీపట్నం : మే 14 2022 ప్రజాపాలన : ప్రజానాట్య మండలి రాష్ట్ర 10వ మహాసభలు పోరంకి లో మే 29 30 31 తేదీలలో పోరంకి లో జరగనున్నాయి వాటిని జయప్రదం చేయాలని, ఈ మహాసభల కి ప్రముఖ సినీ నటులు నాజర్ , రోహిణి, ఆర్ నారాయణ మూర్తి, ప్రముఖ డైరెక్టర్ శ్రీ ఉమామహేశ్వరరావు హాజరవుతున్నారని, మహాసభలు జయప్రదం చేయాలని ప్రజా నాట్య మండలి జిల్లా నాయకులు ఏడుకొండలు తెలియజేసినారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర 10వ మహాసభలు సందర్భంగా ప్రజానాట్యమండలి మచిలీపట్నం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో మే 19వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు, మచిలీపట్నం టౌన్ హాల్ నందు, కళాకారులను గుర్తించటానికి ప్రోత్సహించటానికి, పాటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ పాటల పోటీలలోజానపద గీతాలు,పల్లె పాటలు, అభ్యుదయ గీతాలు, దేశభక్తి పాటలు మాత్రమే అంగీకరించ పడతాయని ప్రజానాట్యమండలి నియోజకవర్గ కార్యదర్శి టి. యువ కిషోర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పి.నాగయ్య, శ్యామల రావు, చింత సోమేశ్వరరావు, బూర. పూజిత,తదితరులు పాల్గొన్నారు.

## కాళీపట్నం భూముల సమస్యకు త్వరలో పరిష్కారం: కలెక్టర్ పి. ప్రశాంతి



మొగల్తూరు, మే.14 (ప్రజాపాలన ప్రతినిధి) :మొగల్తూరు మండలంలో శనివారం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆమె మండలంలోని కాళీపట్నం భూములు, పేరుపాలెం బీచ్ టూరిజం కొరకు కేటాయించిన 110 ఎకరాల భూములు, కెపిపాలెం నార్తులోని తడి, పొడిచెత్తను వేరు చేసే కేంద్రాన్ని సబ్ కలెక్టరు సి.విష్ణు చరణ్ తో కలసి పరిశీలించారు. ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురు చూస్తున్న కాళీపట్నం జమీందారు భూముల సమస్యను అందరి మనోభావాలకు అనుగుణంగా రైతుల సమస్యను పరిష్కరించి తీరుతామని ఆమె తెలిపారు. దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని కలెక్టర్ తెలిపారు. పేరుపాలెం టూరిజం అభివృద్ధికి 110 ఏకరాలు భూములను, రికార్డులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీచేశారు. అనంతరం కేపీపాలెం నార్తులో సంపూర్ణ పారిశుధ్యంలో భాగంగా తడి, పొడిచెత్తను వేరుచేసే కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. వర్మి కంపోస్టు తయారు చేసి ఇటు రైతులకు, ఇండ్లవద్ద పూలు, కూరగాయలు పండించేవారికి వర్మి కంపోస్ట్ వినియోగించాలని ఆమె సూచించారు. చెత్త చెదారం లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి అందరికీ మంచిఆరోగ్యం ఉండేలా ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కలెక్టర్ అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం రెండుమొక్కలు నాటి వాటిని పెంచే భాధ్యత తీసుకుని పర్యావరణాన్ని పరిరక్షించి ఆరోగ్యకరమైన గ్రామాలుగా తీర్చిదిద్దుదామని కలెక్టరు పి. ప్రశాంతి అన్నారు. ఈ పర్యటనలో కలెక్టరు వెంట సబ్ కలెక్టరు సి.విష్ణుచరణ్, డివిజనల్ పంచాయతీ అధికారిణి యం.నాగలత, తహాశీల్దారు యస్ కె హుస్సేన్, యంపీడీవో ఆర్.సి ఆనంద్ కుమార్, డిప్యూటీ తహాశీల్దారు జి.నరేష్ కుమార్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆధునిక టెక్నాలజీతో ఫార్మా ప్రయోగాలు చేస్తున్న ఎం,ఏ,ఎం ఫార్మసీ కాలేజ్



నరసరావుపేట . మే 14 ( ప్రజా పాలన ప్రతినిధి ) . ఫార్మసీ రంగంలో విద్యా బోధనలో భాగంగా నిర్వహించే ప్రయోగ శాలలో జంతువులను(కప్ప, పాము,ఎలుకలు) ఉపయోగించకుండా వాటికి బదులుగా ప్రత్యేక కంప్యూటర్ పరిజ్ఞానం ఉపయోగించి ప్రయోగాలు చేసేలా ఎం,ఏ,ఎం కళాశాలలో నూతన ఒరవడికి నాంది పలికారు. ఈ కార్యక్రమన్ని కళాశాల కరస్పాండెంట్ ఎం.ఆర్. శేషగిరిరావు ప్రిన్సిపాల్ ఎం ప్రసాద్ రావు ప్రారంభించారు,ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ డాక్టర్ వై నరసింహారావు, ప్రొఫెసర్ టి. భవాని రమేష్ , ఎం.చందన ఎస్.రజిని విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రోగ్రాం శిక్షణ నిర్వహించారు, అనంతరం హైదరాబాద్ కు చెందిన పెరాక్సిల్ ఫార్మా క్లినికల్ డేటా మేనేజర్ టీవీ కిషోర్ విద్యార్థులను ఉద్దేశించి చాలెంజింగ్ అండ్ డిమాండింగ్ కెరీర్ ఇన్ క్లినికల్ రీసెర్చ్ అండ్ క్లినికల్ డేటా మేనేజ్మెంట్ అనే అధ్యాయం పై ప్రత్యేక శిక్షణ నిచ్చారు, రెండు వారాల పాటు జరిగే ఈ శిక్షణ లో భాగంగా శనివారం శ్రీ పుష్పవతి ఆగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఇండస్ట్రీని విద్యార్థులు సందర్శించి పలు అంశాలపై అవగాహన కల్పించారు, అధ్యాపకులు నాగరాజా, తిరుమలదేవి విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ ప్రతిష్టా కార్యక్రమంలో ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇంచార్జి వెంకటేష్, మాజీ మంత్రి డాక్టర్ పాలేటి



చీరాల, మే 14, ప్రజాపాలన : చీరాల మండలం బోయిన వారి పాలెం గ్రామంలో, శివాలయం గుడి ప్రతిష్ట కార్యక్రమానికి, స్థానిక శాసనస భ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి మరియు చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్‌బాబు హాజరై, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలంతా, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని, మన సారా కోరుకుంటూ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత పిఎసిఎస్ అధ్యక్షులు బోయిన కేశవులు ఆధ్వర్యంలో, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, గుడి కమిటీ ప్రతినిధులు, ఎమ్మెల్యే కరణం బలరామ్,వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ కరణం వెంకటేష్, మాజీమంత్రి పాలేటి రామారావు లకు, ఘనస్వాగతం పలికారు. వైయస్ఆర్సిపి ఇన్చార్జ్ కరణం.వెంకటేష్‌బాబు అన్నదానకార్యక్రమంలో చురుకుగా పాల్గొని, స్వయంగా అన్నం వడ్డిం చడం ప్రజలను ఆకట్టుకుంది. కార్యక్రమంలో మాజీమంత్రి పాలేటి రామారావు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జిలు,నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# గోగులమూడి రంగారావుకు ఘనంగా నివాళులు అర్పించిన మాల మహానాడు నేతలు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : గన్నవరం మండలం నిడమానూరు గ్రామానికి చెందిన గోగులమూడి రంగారావు గారు ఇటీవల మరణించగా శనివారం నాడు వారిచిత్రపటం వద్ద నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పీవీ రావు మాల మహానాడు కృష్ణ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు గోగులమూడి రాజు. రంగారావు సంస్కరణ సభ లో గోగులమూడి రాజు మాట్లాడుతూ మాలమహానాడు రాష్ట్ర నాయకులు ప్రముఖ అంబేద్కర్ వాది గోగులమూడి రాము తండ్రి గారైన స్వర్గీయ రంగారావు బహుజన విముక్తి కై బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయసాధనలో సామాజిక ఉద్యమాల్లో పనిచేసే బిడ్డలను సమాజానికి అందించిన రంగారావు గారి లాంటి తండ్రులు బహుజన సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్రే చిట్టి బాబు. సరిహద్దు ఆంథోని పైయర్ల రామకృష్ణ.పిడుగు వెంకటేశ్వరరావు పోనుగుమాటి ఉదయభాస్కర్. రాపల్లి విల్సన్ సరిహద్దు ప్రవీణ్. తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## పంట పొలాలను పరిశీలించిన మంత్రి జోగి రమేష్, పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి మే14: తోట్లవల్లూరు మండలంలోని వల్లూరుపాలెం లంక గ్రామంలో అసిని తుఫాన్ వల్ల నేలకొరిగిన అరటి తోటను పరిశీలించి, రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు జోగి రమేష్, మరియు పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు, కైలే అనిల్ కుమార్కార్యక్రమంలో పాల్గొన్న మండల అధికారులు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,రైతులు..

# నాటు సారా కు బానిసలై ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు



వల్నాడు జిల్లా .మే 14.(ప్రజాపాలన ప్రతినిధి): నాటుసారా నిర్మూలనలో పోలీస్ వారికి బెల్లం వ్యాపారులను సహకరించాలని గుంటూరు రేంజి డీఐజీ డా. త్రివిక్రమ వర్మ ఐపీఎస్ ,.లి మరియు లిపల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ కోరారు.లిరాష్ట్ర వ్యాప్తంగా నాటుసారా మహమ్మారి నిర్మూలనకులి పోలీస్ శాఖ మరియు %ాజుదీ% వారు సంయుక్తంగా చేపట్టిన లిపరివర్తన 2.0లి లో భాగంగా నాటుసారా తయారీలో ప్రధాన ముడిసరకుగా ఉపయోగించే లిబెల్లం వ్యాపారులు మరియు విక్రయదారులతోలి సత్తెనపల్లి %ాణూూ% విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక లిసత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన సమావేశంలి లో పాల్గొన్న డీఐజీ మరియు ఎస్పీ.ఈ సందర్భంగా డీఐజీ త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ నాటుసారా మహమ్మారికి బానిసలై ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు.ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి కావున ఈ మహమ్మారిని నిర్మూలించడమే లక్ష్యంగా మా పోలీస్ వారు అడుగులు వేస్తున్నారు. దీనికి మీ అందరి సహకారం అవసరం అని పేర్కొన్నారు. బెల్లం వ్యాపారులు మరియు విక్రయదారులు మీ దగ్గర ఎక్కువ మొత్తంలో బెల్లం కొనే వారి వివరాలను మరియు కొత్తగా బెల్లం కొనే అనుమానిత వ్యక్తుల వివరాలను పోలీస్ వారికి ఎప్పటికప్పుడు తెలియపరచాలి అని ఆదేశించారు. బెల్లంతో పాటు నాటుసారా తయారీలో ఉపయోగించే ముడిపదార్థాలైన నల్లబెల్లం,పటిక,అమ్మోనీయం వంటి పదార్థాల విక్రయాలు చేయరాదని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో చేలగాటం ఆడుతున్న నాటుసారా మహమ్మరి సమూల ప్రక్షాళన కొరకు క్షేత్ర స్థాయిలో మా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది నాటుసారా తయారీ స్థావరాలపై నిత్యం దాడులు నిర్వహిస్తున్నారు. ఈ నాటుసారా నిర్మూలనకు కేవలం స్థావరాలపై దాడులు నిర్వహిస్తే సరిపోదు,ముడి పదార్థాల సరఫరా మరియు విక్రయాలను కూడా అరికట్టి,పూర్తిగా నాటుసారాపై ఉక్కుపాదం మోపాలనే ఉద్దేశంతో మీ అందరి తోడ్పాటు కోరుతున్నామని బెల్లం వ్యాపారులకు తెలిపారు. నిర్భయంగా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని, అట్టివారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ నాటుసారా నిర్మూలనకు అందరం సమిష్టిగా కృషి చేద్దాం అని డీఐజీ మరియు శ్రీ ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ కమలాకర్ ,సత్తెనపల్లి డిఎస్పీ విజయ భాస్కర్ రెడ్డి ,సీఐలు, ఎస్సైలు మరియు బెల్లం వ్యాపారులు పాల్గొన్నారు.

## వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామికళ్యాణం



వేదాద్రి మే 14 ప్రజా పాలన ప్రతినిధి:మండలపరి ధి లో వేదాద్రి గ్రామంలో వేంచేసిన శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో స్వామి వారి బ్రహ్మో త్సవాలు ఈ నెల11నుండి 18వరకు జరుగుతు న్నా యని ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలియజేసారు.ఈ సమయంలో స్వామి వారి ని పెండ్లి కుమారుని చేయడం, అంకురార్పణ, ధ్వజా రోహణ, శేషవాహన సేవ, మహనుమంత సేవ,సాం స్మృతిక కార్యక్రమాలను నిర్వహించటం జరిగిందని ఆయన తెలియజేశారు. ఆదివారం ఉదయం 7 గంట ల నుండి దీక్షా స్వాముల యిరుముడి సమర్పణ, రా త్రి 11 గంటలకి శ్రీ స్వామి వారి అమ్మవార్ల ఎదురు కోలోత్సవం,రాత్రి 12 గంటల కు సర్వాంగ సుందరము గా అలంకరించబడిన పరిమళ పుష్పాలంకృతమై శో భిల్లు, కళ్యాణ మండపం నందు శ్రీ భూనీళా సమేత శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మ హెూత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగు తుందని ఆయన తెలియజేసారు.స్వామి వారిని ద ర్శించి, కళ్యాణ మహెూత్సవాని తిలకించదానికి భక్తుల కు సకల ఏర్పాట్లను చేయడం జరిగిందని, భక్తులు సాంప్రదాయ వస్త్రధారణతో విచ్చేసి స్వామి వారి కృ పకు పాత్రులు కాగలరని ఆలయ కార్యనిర్వహ ణా ధి కారి కానూరి సురేష్ బాబు భక్తులకు తెలియజేశారు.

# వైసీపీ ప్రభుత్వానికి పేర్నినానికి దళితులంటే ఎందుకు కక్ష: కొల్లు రవీంద్ర



మచిలీపట్నం : మే 14 ప్రజాపాలన :తెలుగుదేశం పార్టీ ఎస్.సి.మహిళా కార్పోరేటర్‌కు అవమానపరిచేలా మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే పేర్ని నాని నాడునేడు పాఠశాల ప్రారంభోత్సవం శిలాఫలకంలో వైసిపి పార్టీ ఇన్‌చార్జ్ పేరు వేసి స్థానిక ఎస్.సి.కార్పోటర్ కు కనీసం ప్రొటోకాల్ పాటించకుండా ఆహ్వానం లేకుండా, అవమాన పరచడాన్ని నిరసిస్తూ మాజీ ఎం.పి., పార్లమెంట్ అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణ రావు, పార్టీ కార్పోరేటర్లతో కలసి మచిలీపట్నం జగ్‌జ్జీవన్ రాం గారి విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఎన్.సి.లపై కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. అధికారం చేపట్టిన నాటినుండి దళితులపై దాడులు ఆగడం లేదు, ఈ ప్రభుత్వానికి దళితులంటే ఏందుకంత కక్ష అని ప్రశ్నిస్తున్నా అన్నారు. మచిలీపట్నంలో మొన్ననే కరగ్రహారంలో దళితులకు ఇచ్చిన 118 ఎకరాల భూములను లాక్కొని వేరేవారికి ఇవ్వడం దారుణం, దానిపై పోరాటం చేసిన ఎస్.సి., ఎస్.టి.లపై అక్రమ కేసులు బనాయించి వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇప్పుడు కార్పోరేషన్ 19వ డివిజన్‌లో నాడు నేడు కింద పాఠశాల ప్రారంభోత్సవంలో స్థానిక దళిత మహిళకు ఆహ్వానం లేకపోవడం శిలాఫలకంపై వైసిపి డివిజన్ ఇన్‌చార్జ్ పేరు వేయడం దారుణం. స్థానిక మాజీమంత్రి ఎమ్మెల్యే పేర్నినానికి కనీసం ప్రోటోకాల్ కూడా తెలియదా శిలఫలకంపై ఎవరి పేర్ల వేయించాలో కూడా తెలియదా అని ప్రశ్నిస్తున్నా.దీనిపై తెలుగుదేశం పార్టీ కార్పోటర్లు అధికారులను ప్రశ్నిస్తే సమధానం లేదు, కౌన్సిల్ సమావేశంలో మేయర్‌ను ప్రశ్నిస్తే వైసిపి కార్పోరేటర్లు ఎదురుదాడి చేస్తున్నారు. ఇదేనా మీ సంస్కారం అని ప్రశ్నిస్తున్నా ఇలాగే మేము గతంలో వ్యవహరించి వుంటే ఎలావుండేది సంస్కార హీనంగా తయారయ్యారు. ఈ ప్రభుత్వానికి ఒకటే చెబుతున్నా మీ పాపాలు లెక్కగడుతున్నాం, సమయం వచ్చినప్పుడు అన్నిటిని వడ్డీతో సహ చెల్లిస్తామని కూడా హెచ్చరిస్తున్నాం. ఈ వైసిపి పాలకులకు కొమ్ముకాసే అధికారులు తప్పకుండా జైళ్ళకు వెళ్ళెందుకు సిద్ధంగా ఉండాలి, ఈ ప్రోటోకాల్ విషయాన్ని ఇంతటితో వదలాం న్యాయస్థానంలో న్యాయ పోరాటం చేస్తాం. బాధ్యులైన వారికి శిక్షపడేలా చేసేంతవరకు వెనుదిరిగే ప్రసక్తే లేదు.ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్ళు తెరచి బాధ్యులైన కమిషనర్, అధికారులపై ఎస్.సి., ఎస్.టి., కేసులు బానయించి కార్పోరేటర్ అనితకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో ఈ పోరాటం ఉధృతం చేస్తాం ఈ పాలకుల తగిన బుద్ధి చెబుతామని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మాజీ ఎం.వి. కొనకళ్ళనారాయణ రావు మాట్లుడుతూ.. శిలాఫలకాలపై ప్రోటోకాల్ లో ఎవరేవరి పేర్లు ఉండాలనే కనీస పరిజ్ఞానం, అవగాహన లేని అధికారులు నాయకులు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నా అన్నారు. ప్రోటోకాల్ అనేది ఈ ప్రభుత్వానికి తెలియదా, లేక తెలిసి కూడా ఇలా చేస్తుందా, కనీసం పేర్నినాని 3 సార్లు ఎమ్మెల్యేగా చేసాడే ఆయనకైనా అవగాహన లేకుండా పోయిందా, ఒక డివిజన్ ప్రథమ పౌరురాలిని అవమాన పరిచే విధంగా పాలక వర్గం అంతా వ్యవహరిస్తే చూస్తు ఊరుకుంటామనుకుంటున్నారా అని హెచ్చరించారు. ప్రజాస్వామ్య దేశంలో, డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలవుతున్న ఈ దేశంలో ఒక దళిత కార్పోరేటర్‌కు ఇచ్చే గౌరవం ఇదేనా. ఈ విషయాన్ని ఇంతటతో వదిలేది లేది దీనిపై ఎంతటి పోరాటం చేసేందుకైనా సిద్ధం. తక్షణమే దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. శిలఫలకంపై ప్రోటోకాల్ ప్రకారం పేర్లు ముద్రించి స్థానిక కార్పోరేటర్ అనితకు న్యాయం చేసి చట్టాన్ని గౌరవించాలని పాలకులకు హితవు పలుకుతున్నాం. లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉధృతమైన దళిత న్యాయ పోరాటానికి సిద్ధమని కొనకళ్ళనారాయణ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ అనితా తో పాటు సహచర కార్పోరేటర్లు రాళ్ళకొట్టు రాము, దింటకుర్తి సుధాకర్, అన్నం ఆనంద్‌లు నిరసనలో పాల్గొనగా నిరసన కార్యక్రమానికి మద్దతుగా తెలుగుదే పార్టీ అధ్యక్షులు ఇలియాస్‌పాషా, సీనియర్ నాయకులు గుమ్మడి విద్యాసాగర్, పల్లపాటి సుబ్రమణ్యం, తలారి సోమశేఖర్, పార్టీ అనుబంధ సంఘనాయకులు బుర్కాబాలాజీ, యువరాజు, చిన్నం సురేష్, బందారు నాని, బొడ్డు నాగరాజు, కొండ్రు భాస్కర్, కొల్లురి రాజు, బొడ్డు శ్రీను, కిలాని అచ్చెన్నాయుడు, రామగాని రత్నాకర్, పి.వి.ఫణికుమార్, అడపా రత్నాకర్, కొక్కిలిగడ్డ రమేష్ మరకాని వాసు, తెలుగు యువత హసీం బేగ్, సలీం, అయ్యప్ప, తేజ, మైనార్టీనాయకులు ఫిరోజ్, జోజిబాబు, మహిళా నేతలు వసంత కుమారి, భూపతి త్రిపురా, నాగమ్మ, విజయలక్ష్మి, లక్ష్మి, ముంతాజ్, పద్మా, వాణి, కృష్ణా, నాగలక్ష్మి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు భరోసా యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మే14:గన్నవరం నియోజకవర్గం జనసేన పార్టీ తరుపున కృష్ణాజిల్లా జాయింట్ సెక్రటరీ చిమట రవివర్మ ఆధ్వర్యంలో గన్నవరం లో కౌలు రైతు భరోసా యాత్ర పోస్టర్ను ను ఆవిష్కరించడం జరిగింది జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఒక గొప్ప హృదయంతో చేపట్టిన కౌలు రైతు భరోసా యాత్ర చనిపోయిన ప్రతి కౌలురైతు కి ఆయన కష్టార్జితం లక్ష రూపాయలు ఆర్థిక సాయం స్వయంగా పవన్ కళ్యాణ్ వెల్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఇవ్వటం జరుగుతుంది ఆంధ్రప్రదేశ్లో చనిపోయిన మూడు వేల మంది కౌలు రైతు కుటుంబాలకు ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున 30 కోట్ల రూపాయలు (3000ఐ100000ా 300000000) జనసేన పార్టీ తరపున పవన్ కళ్యాణ్ గారు ఇవ్వడం జరుగుతుంది ఈ గొప్ప కార్యక్రమం ప్రజలకు తెలిసే విధంగా గన్నవరం లో కౌలు రైతు భరోసా యాత్ర పోస్టర్ లాంచ్ చేయడం జరిగింది ప్రతి ఒక్క ఆటో కీ స్టిక్కర్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గం జనసేనపార్టీ బండ్రెడ్డి రవి దుర్గా ప్రసాద్ లక్ష్మణ్ శివ నాగేశ్వరావు సురేష్ హర్ష శ్రీధర్ నవీను తదితరులు జనసేన పార్టీ కార్యకర్తలు జనసైనికులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## పోలీస్ వ్యవస్థ ముద్దాయి తో కుమ్మక్కు: యస్సీ ఎస్ టి మోనిటర్ కమిటీ సభ్యులు సునీల్ కుమార్ చంద్ర నాయక్



చిలకలూరిపేట: 14-మే (ప్రజా పాలన ప్రతినిధి) రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ( అట్రాసిటీ) బాధితుల పట్ల సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం జగన్మోహన్ రెడ్డి గారు అందరికీ న్యాయం జరగాలని రాష్ట్రమంతా కూడా ఎస్సీ కమిషన్ మరియు ఎస్సీ ఎస్టీ మోనిటర్ కమిటీ అని చెప్పేసి ప్రతి జిల్లా నందు జిల్లా కలెక్టర్ గారి చైర్మన్గా ఏర్పాటు చేసి న్యాయం జరగాలని ఏర్పాటు చేస్తే ఈరోజున పోలీస్ వ్యవస్థ ముద్దాయి తో కుమ్మక్కయి కేసులను నిరు కారుస్తున్నారు కొన్ని చోట్ల అట్లయితే కనీసం బాధితులకు న్యాయం చేయకపోవడమే కాక వారిని చులకనబావం తో చూస్తూ వారు ఇచ్చే ఫిర్యాదును కూడా తీసుకోవడం లేదు రాష్ట్రంలో 10 వేలకు పైచిలుకు అట్రాసిటీ కేసులు ఉన్నాయి అంతేకాకుండా ఎస్సీల పై దాడులు పెరిగాయి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటాం అంటూనే వాటిని విస్మరించి ప్రజలకు న్యాయం జరగడం లేదు ఇది రానున్న ఎన్నికల్లో ఇది తీవ్ర ప్రభావం చూపుతుంది పోలీసు యంత్రాంగం పూర్తిగా అధికార రాజకీయ ధన బలం లోంగి పోయిందని రాష్ట్రంలోని పేద ప్రజలు అందరు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పూర్తిగా ప్రజలందరూ కూడా %అశీ%న్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తున్నారని యస్సీ ఎస్ టి మోనిటర్ కమిటీ సభ్యులు సునీల్ కుమార్ చంద్ర నాయక్ లు తెలియజేశారు

## మొన్న తండ్రి...నిన్న కుమారుడు... రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి



చిలకలూరిపేట: 14-మే (ప్రజా పాలన ప్రతినిధి) నాదెండ్ల : గుంటూరు - కర్నూలు రాష్ట్రీయ రహదారిపై నాదెండ్ల మండలంలోని గొరిజవోలు సమీపంలోని ఫ్లై ఓవర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై నర నరావుపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 11 వ తేదీన గుంటూరు ఆదర్శనగర్ లో నివాసం ఉండే దుద్దుకూరి ఆంజనేయులు , ఆయన భార్య సరస్వతి, కుమారుడు గోపిలు ద్విచక్రవాహనంపై స్వగ్రామమైన త్రిపురాంతకం మండలం పాపన్నపాలెం గ్రామానికి ద్విచక్రవాహనంపైవెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో గొరిజవోలు ఫ్లైఓవర్ వద్దకు వచ్చే సరికి ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. దీంతో ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందగా... సరస్వతి, గోపిలు గాయాలపాలుకాగా నరసరా వుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొం దుతూ గోపీ గురువారం రాత్రి మృతి. తండ్రి , కొడుకు మృతి తో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది .

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాలు



వినుకొండ మే 14 (ప్రజాపాలన ప్రతినిధి):వినుకొండ కొండ మెట్ల వద్ద గల నియోజకవర్గ అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా దేవస్థానం స్వామివారి ప్రధాన సేవకులు జాజుల. మాల్యాద్రి, ఆధ్వర్యంలో 108 మంది మహిళలచే సామూహికంగా 108 పొయ్యలు ఏర్పాటుచేసి 108 పొంగళ్ళు స్వామికి ప్రీతికరమైన పొంగల్ని పొంగించి ఉత్సవ మూర్తి తో దేవాలయం చుట్టూ మూడు ప్రదక్షణాలు మొక్కుబడి ప్రబల తో ప్రదక్షణ కార్యక్రమానికి శాసనసభ్యులు కుమారుడు అయినా బొల్లా. గిరిబాబు, ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక అభిషేకం ఈ ప్రదక్షణ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నరసింహ స్వామి ఆశీస్సులతో వినుకొండ నియోజకవర్గ ప్రజలకు కోరిన కోరికలు తీర్చే స్వామిగా మన వినుకొండ లో ఉండటం మనందరి అదృష్టం అని నిత్య అన్నదానమును నిర్వహిస్తున్న సేవకులు జాజుల మాల్యాద్రి ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన సేవకులు రాము, నరసింహ, వెంకటేశ్వర్లు, జెట్టి. శ్రీనివాసరావు, పాటి మీద బజార్, దక్షిణం బజార్ ,ఆగ భావి బజార్, కొత్తపేట ,మెయిన్ బజార్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహిళలు తెల్లవారుజామున ఆలయ ఆవరణలో పొంగళ్ళ స్వామికి ప్రసాదంగా సమర్పించారు.

## శరవేగంగా నిర్మాణమవుతున్న మహిమాన్విత జైష్టాలక్ష్మి సమేత శ్రీ శనీశ్వర స్వామి దేవస్థానము.



వినుకొండ మే 14 (ప్రజాపాలన ప్రతినిధి):దేశంలోనే రెండవదిగా మన రెండు తెలుగు రాష్ట్రాల లోని మొట్టమొదటిసారిగా ఆగమ శాస్త్ర విధానాలతో శరవేగంగా నిర్మాణమవుతు ప్రతిష్టకు సిద్ధమైన మహిమాన్విత జైష్టాలక్ష్మి సమేత శ్రీ శనీశ్వర స్వామి దేవస్థానమునకు గడిచిన 7రోజుల్లో భక్తులు స్వయంగా దేవస్థానం వద్దకు విచ్చేసి సమర్పించిన విరాళములు ఒక లక్ష 3 వేల ఐదు వందల పద్దెనిమిది రూపాయలు అని ఆలయ కమిటీ అధ్యక్షులు జానపాటి. పరమేశ్వరరావు, తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం సాయి నగర్ యాగర్లపల్లి ఈలానాని పెట్రోల్ బంక్ అధినేత కందుల. ఆదిలక్ష్మి, ఆమె కుమార్తె పార్వతి, 59 వేల రూపాయలు అందజేశారు. వినుకొండ పట్టణం మార్కాపురం రోడ్డు వద్ద నివాసముంటున్న కొప్పురావూరు. వెంకటేశ్వర్లు, కుమారుడు సత్యనారాయణ, కోడలు సరోజిని, 11 రెండువేల 166 రూపాయలు వినుకొండ మండలం దొండపాడు గ్రామానికి చెందిన పిన్ని క. తిరుపతిరావు, ధర్మపత్ని సుబ్బాయమ్మ 11వేల 116 రూపాయలు. వినుకొండ ప్రాంతం కొండ్రముట్ల పాలెం కు చెందిన యాలవర్తి. కోటేశ్వరమ్మ, తమ్ముడు అనిల్, 11వేల నూట పదహారు రూపాయలు వినుకొండ పట్టణం సీతయ్య నగర్ కు చెందిన లఘుమరపు. రంగనాయకులు, ధర్మపత్ని వెంకటలక్ష్మి, 11వేల 120 రూపాయలు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జానపాటి. పరమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కోట. కామేష్, ఉపాధ్యక్షులు రేవెల్లి. శ్రీనివాసరావు, కామిశెట్టి. గురువులు, కార్యదర్శి కూరాకుల. రాము, ఆర్థిక కార్యదర్శి రామదుగు. కోటేశ్వరరావు, మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలో ఉపాధి హామీ కూలీలు టైమింగ్ మార్చాలంటూ స్థానిక ఎంపీటీసీ గల్లా కృష్ణ



గోకవరం ప్రజా పాలన విలేకరి మే 14:తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం ఇటికాయలపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలిస్తున్న ఇటికాయాలపల్లి ఎంపీటీసీ గళ్ళ కృష్ణ గారు ఉపాధి హామీ పనులుగురించి తెలుసుకుంటూ ఎవరికి ఇబ్బంది లేకుండా ఇబ్బంది పడకుండా పనులు సక్రమంగా చేసుకోవాలని ఎండ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధి హామీ కూలీలకు తెలియజేయడం జరిగింది నీకు ఏమైనా సమస్యలు ఉంటే నాకు తెలియజేయండి అనీ చెప్పారు రెండు పూటలు పనులు ఇబ్బంది ఉన్నాయని కూలీలు ఎంపీటీసి తెలియజేయడం జరిగింది వాటి గురించి ఏ పి ఓ వారితో మాట్లాడి ఈ సమస్య పరిష్కారం చేస్తాం అనీ చెప్పారు దీనికి సహకరించిన ఫీల్డ్ అసిస్టెంట్ గారికి మరియు మండల ఏ పి ఓ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## పోలీసుల తోపులాటలో గాయపడి చికిత్స పొందుతున్న కార్యకర్తలను పరామర్శించిన మాజీ మంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట:14-మే( ప్రజా పాలన ప్రతినిధి) ఎన్టీఆర్ సుజల పథకం పనులు ప్రారంభించడానికి వెళ్తున్న మాజీ మంత్రి పత్తిపాటిని,మహిళా కార్యకర్తలను రాజ్యగానికి విరుద్ధంగా పౌర ప్రాథమిక హక్కులను ఉల్లంఘన కు పాల్పడి అధికార పార్టీ ఒత్తిడికి తలొగ్గి దుర్మార్గంగా అడ్డుకున్న పోలీసులు అ సమయంలో పోలీసుల తోపులాటలో గాయపడిన మహిళ కార్యకర్తలను,అలాగే తోపులాటల సమయంలో టీడీపీ కార్యకర్తలను పోలీసులు బూట్ కాళ్లతో గుండెలమీద కాళ్ళమీద తన్నాడం తో పోపురి చందు అనే టి ఎన్ ఎస్ ఎఫ్ విద్యార్థి ఊపిరి అడకా సొమ్మసిల్లి పడి పోవడంతో.అతనితో పాటు కాలికి తీవ్రంగా గాయపడిన షేక్ నాగూర్ ను మహిళా కార్యకర్తలు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు,చికిత్స పొందుతున్న వారందరనివివిధ ఆసుపత్రులలో పరామర్శించిన మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్.బండారు పల్లి సత్యనారాయణ, ముద్దన నాగేశ్వరరావు. గంగా శ్రీనివాసరావు.న్యాయ వాదులు ఈవూరి బ్రహ్మానందం,జివి హెచ్ ప్రసాద్ ఎంబిటి వహబ్.అజరుద్దీన్ మైనార్టీ సెల్ నాయకులు జానిభాషా.పిల్లి కోటి తదితరులు పాల్గొన్నారు...

# కేజీఎఫ్ 3 కి ముహూర్తం ఫిక్స్ చేసేశారు




కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటించిన సంచలన చిత్రం 'కేజీఎఫ్ 2' ఇటీవల విడుదలై దేశ వ్యాప్తంగా సంచలనాలు సృష్టిస్తోంది. పార్ట్ 1 రికార్డు స్థాయిలో ఆకట్టుకోవడంతో చాప్టర్ 2 పై ప్రేక్షకుల్లో దేశ వ్యాప్తంగా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు ఏ మాత్రం తీసిపోని స్థాయిలో 'కేజీఎఫ్ 2'ని దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించడంతో ఈ మూవీకి ప్రేక్షకులు వరల్డ్ వైడ్ గా బ్రహ్మరథం పడుతూ వసూళ్ల వర్షం కురిపిస్తున్నారు. ఇప్పటికే వరల్డ్ వైడ్ గా 1175 కోట్ల మేర వసూళ్లని రాబట్టి సరికొత్త రికార్డుని సృష్టించిందని ట్రేడ్ వర్గాలు మేకర్స్ చెబుతున్నారు. ఇక బాలీవుడ్ లో ఈ చిత్రం 400 కోట్ల మైలు రాయిని దాటి బాలీవుడ్ చిత్రాలనే అత్యధిక వసూళ్ల పరంగా వెనక్కి నెట్టేసింది. దీంతో ఈ మూవీపై దేశ వ్యాప్తంగా చర్చ మొదలైంది. కన్నడ చిత్ర సీమ నుంచి వచ్చిన డబ్బింగ్ సినిమా ఈ రేంజ్ లో తన ప్రతాపాన్ని చూపించడం భారతీయ సినీ చరిత్రలోనే మొట్టమొదటి సారి అంటూ ట్రేడ్ వర్గాలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నాయి. ఇదిలా వుంటే ఈ సినిమా ఎండింగ్ లో చాప్టర్ 3 కూడా వుందని దర్శకుడు హింట్ ఇచ్చాడు. పార్ట్ 3 బుక్ ని ఓ టీవీ ఛానల్ అసిస్టెంట్ గుర్తించడం.. సముద్రంలో షిప్ తో సహ రాఖీ మునిగిపోవడంతో సినిమాకు ఎండ్ కార్డ్ వేసిన ప్రశాంత్ నీల్ అతన్ని వెతుక్కుంటూ ప్రధాని రమీకా సేన్ కు యుఎస్ అధికారులు ఇండోనేషియా అధికారులు ప్రత్యేకంగా ఓ ఫైల్ ని అందించడంతో సినిమా ముగిసింది. అంటే పార్ట్ 3 ని యుఎస్ ఇండోనేషియా నేపథ్యంలో సాగిస్తాడా? అనే అనుమానాలు మొదలయ్యాయి. నేపథ్యం మారితే సినిమా రేంజ్ కూడా మారుతుందని హాలీవుడ్ సినిమాలకు ఏమాత్రం తీసిపోని విధంగా తెరపైకెక్కిందని ఇప్పటికే సర్వత్రా ప్రశంసలు వినిపిస్తున్న ఈ మూవీ పార్ట్ 3 యుఎస్ ఇండోనేషియా నేపథ్యంలో సాగితే బాక్సాఫీస్ ని కంట్రోల్ చేయడం ఎవరి తరం కాదని చెబుతున్నారు. ఇలా పార్ట్ 3 పై చర్చ జరుగుతున్న వేళ చిత్ర నిర్మాత విజయ్ కిరగందూర్ షాకింగ్ విషయాల్ని బయటపెట్టి 'కేజీఎఫ్' అభిమానులకు సర్ ప్రైజ్ ఇచ్చారు. పార్ట్ 3 పై ఇప్పటికే అంచనాలు స్కై హైకి చేరిన నేపథ్యంలో ఈ మూడవ భాగాన్ని ఈ ఏడాది డిసెంబర్ లో ప్రారంభించబోతున్నామంటూ ప్రకటించడం విశేషం. ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మాత 'కేజీఎఫ్ 3'కి సంబంధించిన పలు ఆసక్తికర విషయాల్ని వెల్లడించారు. ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ప్రభాస్ తో చేస్తున్న 'సలార్' మూవీని నవంబర్ వరకు పూర్తి చేయబోతున్నాడు. దీంతో 'కేజీఎఫ్ 3'ని డిసెంబర్ లో స్టార్ట్ చేయబోతున్నాం. ప్రశాంత్ నీల్ రూపొందిస్తున్న 'సలార్' ఇప్పటి వరకు 30 శాతం చిత్రీకరణ పూర్తయింది. అక్టోబర్ నవంబర్ వరకు సినిమాని పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఆ తరువాత డిసెంబర్ నుంచి 'కేజీఎఫ్ 3' వర్క్ స్టార్ట్ చేస్తాం. 2023 లో షూటింగ్ మొదలు పెడతాం. 2024లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం' అని క్లారిటి ఇచ్చారు. అయితే దీని కారణంగా ఎన్టీఆర్ తో ప్రశాంత్ నీల్ సినిమా మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఆధ్యాత్మిక ప్రయాణంలోకి తీసుకెళ్లనున్న నిఖిల్..!



'అర్జున్ సురవరం' చిత్రంతో సూపర్ హిట్ అందుకున్న యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్.. దాదాపు మూడేళ్ళ గ్యాప్ తర్వాత ఇప్పుడు బ్యాక్ టూ బ్యాక్ రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. అందులో సూపర్ నేచురల్ మిస్టికల్ థ్రిల్లర్ "కార్తికేయ 2" ఒకటి. నిఖిల్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ చందు మొండేటి దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇది వీరి కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ 'కార్తికేయ' (2014) చిత్రానికి సీక్వెల్. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవల మళ్లీ వర్క్ లోకి వచ్చిన హీరో నిఖిల్.. తాజాగా 'కార్తికేయ 2' డబ్బింగ్ ఫార్మాలిటీస్ ని ముగించాడు. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా స్టూడియోలో నిఖిల్ డబ్బింగ్ చెబుతున్న ఓ పిక్ ని కూడా షేర్ చేశారు. "కార్తికేయ 2" చిత్రాన్ని 2022 జూలై 22న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే ప్రమోషనల్ కార్యక్రమాలను మొదలు పెట్టనున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ మరియు కాన్సెప్ట్ మోషన్ పోస్టర్ సినిమాపై ఆసక్తిని కలిగించాయి. 'కార్తికేయ' కు మించి అత్యధిక బడ్జెట్ తో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సీక్వెల్ ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో నిఖిల్ సరసన మలయాళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మరియు అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్స్ పై టీజీ విశ్వప్రసాద్ – అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభోట్ల సహ నిర్మాత. కాలభైరవ సంగీతం సమకూరుస్తుండగా.. కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. సాహి సురేష్ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నారు. కెరీర్ ప్రారంభం నుంచీ ఎప్పటికప్పుడు విభిన్నమైన చిత్రాల్లో నటిస్తూ వస్తున్న నిఖిల్.. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత చందు మొండేటి తో కలిసి "కార్తికేయ 2" వంటి మిస్టికల్ థ్రిల్లర్ తో రాబోతున్నాడు. భారీ అంచనాలు నెలకొన్న ఈ సీక్వెల్ మూవీ యువ హీరోకి ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.

# ఎన్నాళ్లకెన్నాళ్లకు 50 డేస్ పోస్టర్




దేశం మొత్తం ఆసక్తిగా చూసిన చిత్రం ట్రిపుల్ ఆర్ (రౌద్రం రణం రుధిరం) రెండున్నరేళ్ల ఎదురుచూపుల తరువాత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకొచ్చింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ లెజెండరీ ఫ్రీడమ్ ఫైటర్స్ అల్లూరి సీతారామరాజు కొమురం భీం పాత్రల్లో నటించారు. 1920 లో జరిగిన ఫ్రీడమ్ ఫైట్ కి ఈ ఇద్దరు పోరాట యోధుల ఫిక్షనల్ స్టోరీని జోడించి ఆద్యంతం ఆసక్తికరంగా ట్రిపుల్ ఆర్ ని దర్శకుడు రాజమౌళి తెరకెక్కించారు. తెలుగులో తొలిసారి ఇద్దరు క్రేజీ స్టార్లు చాలా ఏళ్ల విరామం తరువాత కలిసి నటించడంతో ఈ మూవీని ప్రేక్షకులు చాలా ప్రత్యేకంగా చూశారు. సినిమాకు బ్రహ్మరథం పట్టారు. సరికొత్త నేపథ్యంలో ఇద్దరు స్టార్ లు నటించిన పీరియాడిక్ ఫిక్షనల్ స్టోరీ కావడంతో ఈ సినిమా విషయంలో యావత్ దేశ వ్యాప్తంగా వున్న ప్రేక్షకులు సినిమాకు కాసుల వర్షం కురిపించారు. చరణ్ ఎన్టీఆర్ తమ తమ పాత్రల్లో ఒదిగిపోయి అలనాటి పోరాట యోధులని గుర్తు చేసిన తీరుకు ప్రేక్షకులు ప్రశంసలు కురించారు. ఊహించని విధంగా 1100 కోట్ల క్లబ్ లో చేర్చారు. ఇదిలా వుంటే ఈ మూవీని మే 20న ప్రముఖ ఓటీటీ దిగ్గజం జీ5 స్ట్రీమింగ్ చేయబోతోంది. దక్షిణాది భాషలకు సంబంధించిన వెర్షన్ లని జీ5 స్ట్రీమింగ్ చేస్తుండగా హిందీ వెర్షన్ మాత్రం నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానుంది. ఇదిలా వుంటే ట్రిపుల్ ఆర్ ఈ శుక్రవారానికి 50 రోజులు పూర్తి చేసుకోవడం విశేషం. వరల్డ్ వైడ్ గా ఐదు భాషల్లో భారీ స్థాయిలో విడుదలైన ఈ మూవీ విజయవంతంగా 50 రోజులు పూర్తి చేసుకోవడంతో చిత్ర బృందం శుక్రవారం 50 డేస్ పోస్టర్ ని సోషల్ మీడియా వేదిగా అభిమానులతో పంచుకున్నారు. విడుదలైన అన్ని థియేటర్లలో ఈ మూవీ ఇప్పటికీ విజయవంతంగా ప్రదర్శింపబడుతూ 50 రోజులు పూర్తి చేసుకుందని ఈ ఫీట్ ని ప్రపంచ వ్యాప్తంగా వున్న 500 థియేటర్లలో సాధించిందని మీ ప్రేమకు అభిమానానికి ముగ్ధులమంటూ చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ పోస్టర్ చూసిన వాళ్లంతా చాలా ఏళ్ల తరువాత 50 రోజుల పోస్టర్ ని చూశామని అంటున్నారు. ఈ మధ్య కాలంలో ఏ సినిమా 50 రోజుల పోస్టర్ ని ప్రదర్శించలేదు. అన్ని రోజులు ఆడలేదు కూడా. ఈ నేపథ్యంలో ట్రిపుల్ ఆర్ 50 డేస్ పోస్టర్ ని మేకర్స్ రిలీజ్ చేయడం విశేషంగా చెబుతున్నారు. ట్రిపుల్ ఆర్ డెఫ్ షీట్ తో రన్నవుతున్నా ఈ ఫీట్ ని సాధించి ఆనాటి రోజుల్ని గుర్తుచేసింది. అయితే జెన్యూన్ గా అలనాటి తరహాలో సినిమాలు ఫేక్ కలెక్షన్ లు సూపర్ హైప్ ని క్రియేట్ చేసే పోస్టర్ల ని పక్కన పెడితే మంచిది. దీని వల్ల డిస్ట్రిబ్యూటర్లకు ఎగ్జిబిటర్లు పెద్దగా ఒరిగేది ఏమీ వుండదు. ఈ రికార్డుల పబ్లిసిటీలు మాని మన స్టార్స్ తమ మైండ్ సెట్ ని మార్చుకుంటే మళ్లీ తెలుగు సినిమాకు మంచి రోజులొస్తాయి అని ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తోంది.

# కొత్తగా ఈ కిరికిరి ఏంటి సిద్దార్థ్?



'బోయ్స్' సినిమాతో ఎంట్రీ ఇచ్చి అటుపై స్టార్ హీరోగా ఎదిగిన సిద్దార్థ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. 'బొమ్మరిల్లు' హిట్ తో సిద్దార్థ్ తెలుగింట కుర్రాడైపోయాడు. అప్పటి నుంచి వరుసగా సినిమాలు చేస్తే తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యాడు. అయితే అటుపై చేసిన కొన్ని ప్రయత్నాలు బెడిసి కొట్టడంతో ఆ ప్రభావం మార్కెట్ పై పడింది. దీంతో సిద్దార్థ్ పూర్తిగా కోలీవుడ్ కే పరిమితమయ్యాడు. ఈ మధ్యనే 'మహా సముద్రం' సినిమాతో కంబ్యాక్ అయ్యాడు. ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు. కానీ ఫలితం నిరాశపరిచింది. 'సమ్ థింగ్ సమ్ థింగ్' సినిమ తర్వాత సిద్ధు పూర్తిగా టాలీవుడ్ కి దూరమైమళ్లీ 'మహాసముద్రం'తోనే రీ ఎంట్రీ ఇచ్చాడు. మధ్యలో కొన్ని హిందీ సినిమాలు కూడా చేసాడు. కానీ ఏవి అతన్ని టాలీవుడ్ అంత గొప్ప నటుడ్ని చేయలేకపోయాయి. అప్పుడప్పుడు కొన్ని వివాదాస్పద కామెంట్లతోనూ వార్తల్లో నిలుస్తున్నాడు. ఈ మధ్యనే పాన్ ఇండియా సినిమాకి కొత్త అర్థాన్ని చెప్పాడు. 'కేజీఎఫ్'..'బాహుబలి'..'ఆర్ ఆర్ ఆర్' లాంటి సినిమాల్ని ఎక్కడా ప్రస్తావించకుండా మాతృభాష కోలీవుడ్ లో తెరకెక్కిన 'రోజా' సినిమా గురించి ఓ రేంజ్ లో క్లాస్ పీకాడు. తమ బాస్ మణిరత్నం 'రోజా' సినిమా అన్ని భాషల ప్రేక్షకులు చూసారని..అది తొలి పాన్ ఇండియా సినిమాని అన్నాడు. అలా సిద్దార్థ్ సొంత భాష తమిళంపై తన మమకారాన్ని చాటుకున్నాడు. ప్రస్తుతం సిద్దార్థ్ హిందీలో 'ఎస్కేప్ లైవ్' అనే వెబ్ సిరీస్లో నటిస్తున్నాడు. సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ సిరీస్ డిస్నీ హాట్ స్టార్ లో రిలీజ్ కానుంది. సిరీస్ ని ప్రమోషన్ లో భాగంగా వివిధ రాష్ట్రాల్లో తిరుగుతున్నాడు సిద్దార్థ్. అయితే ఓ ఈవెంట్ లో బాలీవుడ్ గురించి..తన నేటివిటీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసాడు. "నేను ఢిల్లీ అబ్బాయిన అని చాలా మంది మర్చిపోతున్నారు. నేను కూడా హిందీ మాట్లాడుతాను. భాష మీద మంచి పట్టుంది. కానీ నటుడిగా సౌత్ లో ఎక్కువ సినిమాలు చేసాను. డిఫరెంట్ కంటెంట్ చిత్రాలేవైనా వస్తే తప్పకుండా హిందీలో నటిస్తాను. అప్పటి వరకూ వెయిట్ చేయాల్సిందే" అన్నారు. దీంతో నెటి జనులకు సిద్దార్థ్ టార్గెట్ అయ్యాడు. ఇప్పుడు హిందీలో వెబ్ సిరీస్ చేసే సరికి ఉత్తరాది ప్రేక్షకులు గుర్తొచ్చి బర్త్ ప్లేస్ ని కూడా మర్చిపోతాడా? అని మండిపడుతున్నారు. చెన్నైలో పుట్టిన సిద్దార్థ్ ఢిల్లీ కుర్రాడు ఎలా అవుతాడో కాస్త క్లియర్ గా చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నారు. సౌత్ లో అవకాశాలున్నంత కాలం సౌత్ పాత పాడిన హీరోగారు ఇప్పుడు హిందీ వాయిజ్యం అందుకున్నారా? అంటూ సెటైర్లు వేస్తున్నారు. అలాగే హిందీలో అవకాశాలు రాకపోయినా వచ్చినట్లు తానే రిజెక్ట్ చేసినట్లు స్వరం మార్చడం వితంగా ఉందంటున్నారు. మరి హీరోగారి లాజింట్ ఏంటో? ఆయనకే తెలియాలి.

# సర్కారు వారి పాట" గ్రాండ్ సక్సెస్ మీట్ కి వేదిక, డేట్ ఖరారు.!




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించిన లేటెస్ట్ సమ్మర్ సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ సినిమా "సర్కారు వారి పాట". దర్శకుడు పరశురాం పెట్ల తెరకెక్కించిన ఈ సినిమా మహేష్ కెరీర్ లో మంచి మోస్ట్ అవైటెడ్ గా వచ్చింది. అయితే ఫస్ట్ డే నుంచే మంచి మంచి టాక్ తెచ్చుకున్న ఈ సినిమా ఇప్పుడు వరల్డ్ వైడ్ గా సాలిడ్ వసూళ్లతో దూసుకెళ్తుంది. దీనితో మేకర్స్ ఆల్రెడీ సక్సెస్ సెలెబ్రేషన్స్ చేస్తున్నారు. మరి ఈ సినిమా సక్సెస్ పై ఒక భారీ ఈవెంట్ ని చేస్తున్నట్లు గా ఇప్పుడు మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ మే 16 సిద్ధార్థ హోటల్ మేనేజ్మెంట్ (గ్రౌండ్స్ విజయవాడలో సాయంత్రం 5 గంటల నుంచి నిర్వహించనున్నారు. దీనితో ఈ సక్సెస్ మీట్ కోసం అభిమానులు మంచి ఆసక్తి గా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందివ్వగా మైత్రి మూవీ మేకర్స్ మరియు 14 రీల్ ఎంటర్టైన్మెంట్స్ వారు సంయుక్తంగా నిర్మాణం వహించిన సంగతి అందరికీ తెలిసిందే.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com